సెప్టెంబర్ 2004



Rs. 12 /-

చందమామ


ఇక్కడి ఏడు సముద్రతీర ఆలయాలలో
ఆరింటిని సముద్రం కబళించిందట.
అదృష్టవంతులం మనం.

అత్యంత మనోహరమైన మామల్లపురం సముద్రతీర ఆలయం దక్షిణ భారతదేశంలోని అతి పురాతన దేవాలయాలలో ఒకటి. క్రీ.శ. 8వ శతాబ్ద పూర్వార్థంలో నిర్మించబడిన ఈ దేవాలయం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న తమిళనాడులోని అద్భుత ఆలయాలలో ముఖ్యమైనది. మామల్లపురంలోని అర్జునుడి తపస్సు (ప్రపంచంలోనే రాతి మీద మలిచిన అతి పెద్ద శిల్పం), ఐదు రథాలు, గుహాలయాలు కూడా సముద్రతీర ఆలయం అంతటి ప్రాశస్త్యం కలిగినవే. చెన్నయ్ నగరానికి 55 కి.మీ. దూరంలో ఉన్న మామల్లపురాన్ని తప్పక సందర్శించండి.

ఈ పురాతన
అద్భుతాలను
ఇంకా చూడలేదా?



experience yourself


SHUBHA MANGALA
COLLECTIONS
జీవితంలో మధురమైన
సమయాలతో పెనవేసుకొనే
శుభమంగళ పట్టువస్త్రాలు
జాతీయ పురస్కారం అందుకొన్న చేనేతకళాకారుల
హస్తకళానైపుణ్యంతో తయారుచేయబడినవి.
POTHYS
Aalayam of Silks
Chennai ❖ Tirunelveli ❖ Srivilliputhur

చందమామ

సంపుటి: 111 సెప్టెంబర్ 2004 సంచిక:3

ఈ నెల విశేషాలు



భల్లూక మాంత్రికుడు-11 13



ఆత్మాభిమాని! (జే.క) 19



గుణపాఠం నేర్చుకున్న మతబోధకుడు! 42



విష్ణు కథ-9 45

ఈ సంచికలో...

★ వెండిదీపంకుందె! ...8 ★ గోవర్ధనుడి ఎన్నిక ...9 ★ భల్లూక మాంత్రికుడు - 11 ...13 ★ ఆత్మాభిమాని! (జే.క) ...19 ★ ఉత్తమ ఉపాధ్యాయుడు అంటే ....? ...25 ★ భారత దర్శిని ...28 ★ రంగాచారి జోస్యం ...29 ★ వార్తలలో బాలలు ...33 ★ కథల పోటీ ...34 ★ చందమామ కబుర్లు ...35 ★ కేరళ జానపద కథ: కరుణాహృదయుడు కొచ్చుణ్ణి! ...36 ★ లంచగొండి...41 ★ విదేశ పూర్వగాథలు (రష్యా) గుణపాఠం నేర్చుకున్న మతబోధకుడు! ...42 ★ విష్ణు కథ-9 ...45 ★ విదేశాల కథలు : కొరియా జానపద కథ - దయ్యాల సించీ ...51 ★ ఋణవిముక్తి ...55 ★ ఆర్య - 15 ...59 ★ ప్రతి నీటిబొట్టూ విలువైనది! ...63 ★ విజ్ఞానం ... వినోదం ... వికాసం ...64 ★ ఫొటో వ్యాఖ్యల పోటీ ...66

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail:
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

విషాద దుర్ఘటన!

మంటలలో చిక్కుకున్న తన చెల్లెలినీ, మరో చిన్నారినీ కాపాడడంలో అపూర్వ ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఓ కుర్రవాడు, మరో పసిబిడ్డను కాపాడడానికి వెళ్ళి, మండుతూన్న పైకప్పు మీద కూలడంతో, ఆ మంటలకు ఆహుతైపోయి గుర్తు తెలియకుండా మాడిపోయాడు! ఇటీవల కుంభకోణం పట్టణంలోని ఒక పాఠశాలలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో తొంభైమందికిపైగా పిల్లలు కాలి కరిగిపోయారు. మరెందరో తీవ్ర గాయాల పాలయ్యారు. అందరూ పదీ, పన్నెండేళ్ళ లోపువారే.

ఆ సమయంలో అక్కడేవున్న ఇరవై పైచిలుకు ఉపాధ్యాయులు సురక్షితంగా బయటపడ్డారే తప్ప, ఒక్క బిడ్డను కూడా కాపాడిన దాఖలాలు లేవు. ఇది ఎంతయినా బాధాకరమైన విషయం. తల్లి, తండ్రి, గురువు, దైవం అంటూ గురువులను దైవసమానులుగా భావించే సంప్రదాయం మనది!

దేముడు కొలువుండే చోటును దేవాలయం అన్నట్టే, విద్యను బోధించే స్థలాలను విద్యాలయాలు అన్న పవిత్ర దృష్టితో చూసే సంస్కృతి మనది. అలాంటి విద్యాలయాలు క్రమేణా లాభాల కోసం నడిచే 'పాఠశాలలు'గా, వ్యాపార కేంద్రాలుగా మారిన పరిస్థితుల పర్యవసానమే ఇలాంటి ఘోర ప్రమాదాలు, విషాద దుర్ఘటనలు!

ఇలాంటి హృదయ విదారక ఘోర దుర్ఘటనలు మున్ముందు ఎప్పుడూ, ఎక్కడా, ఏమాత్రం పునరావృతం కాకుండా ఉండాలంటే–కుంభకోణం దుర్ఘటన దేశానికంతటికీ కనువిప్పు కావాలి. కేవలం తాత్కాలిక నిరసనలు, ప్రదర్శనలు, సహాయాలతో సరిపుచ్చుకుంటే చాలదు. పాఠశాలలలో చదువు సంధ్యలతోపాటు బాలబాలికల భద్రతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వం నిర్దుష్ట నియమ నిబంధనలను రూపొందించాలి. అధికారులు వాటిని తు.చ. తప్పకుండా అమలుపరచాలి!

సంపాదకుడు : **విశ్వం**



పోలోనడిచి

nutrine

ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్

& చందమామ

బంపర్ బహుమతి

ఏసెర్ కంప్యూటర్

ప్రథమ బహుమతి

కెమేరాలు

ద్వితీయ బహుమతి

కాల్క్యులేటర్లు

2001 మే లో ప్రారంభించబడిన న్యూట్రిన-చందమామ ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్ ఆరునెలల వరకు కొనసాగుతుంది. కింద ఇవ్వబడే ప్రశ్నలు ఆసక్తికరంగానూ, క్రీడల పరిజ్ఞానాన్ని పెంపొందించేవిగానూ ఉంటాయి. వాటికి సరైన సమాధానాలను ఎంపికచేసి, ఎంట్రీ ఫారాన్ని పూర్తిచేసి, న్యూట్రిన చాక్లెట్ ఎక్లయిర్స్ 5 రేపర్స్‌తో పాటు ఈకూపన్‌ని కత్తిరించి ముగింపు తేదీలోగా న్యూట్రిన్ చందమామ కాంటెస్ట్, చందమామ ఇండియా లిమిటెడ్, **82 డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097**కు పంపండి.

ఇది ఒక అఖిల భారత పోటీ. ప్రతినెలా ఈకూపన్ కోసం చూడండి. పోటీలో పాల్గొనండి. నెలనెలా 3 కోనికా కెమేరాలు, 10 కాల్క్యులేటర్లు, 50 న్యూట్రిన్ స్వీట్ హాంపర్స్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇవ్వబడతాయి. 5 నెలల పోటీ అనంతరం, 6వ నెలలో జరిగే బంపర్ డ్రాలో, విజేత సాధారణ బహుమతులతో పాటు ఒక పర్సనల్ కంప్యూటర్‌ను కూడా అందుకుంటారు. 6 నెలలు జరిగే అన్ని పోటీలలోనూ పాల్గొనేవారికి మాత్రమే బంపర్ డ్రాలో పాల్గొనే అర్హత ఉంటుంది. బంపర్ డ్రా ఫలితాలు డిసెంబర్ నెలలో పోస్టు ద్వారా తెలియజేయబడగలవు.

మీకు తెలుసా?

సుప్రసిద్ధ ఛాంపియన్ ఈతగాడు జానీ విస్సుముల్లర్, టార్జాన్‌గా 19 చిత్రాలలో నటించడానికి పూర్వం ఒలింపిక్ క్రీడలలో బంగారు పతకాలను సాధించాడు.

న్యూట్రిన్-చందమామ ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్-5

క్రింది ప్రశ్నలను జాగ్రత్తగా చదివి సరైన సమాధానాన్ని నిర్ణీత ఖాళీ బాక్స్‌లో టిక్ [✓] మార్కుతో సూచించండి.

1. 2000 సిడ్నీ ఒలింపిక్స్ మహిళల మారథాన్‌లో గెలుపొందిన వారెవరు?
   ☐ నవోకో తకహాషి ☐ మేరీ-జోస్ పెరెక్ ☐ ఎలా ఇవాన
2. ఒలింపిక్ గేమ్స్ పురుషుల లాంగ్‌జంప్‌లో నమోదయిన అత్యధిక దూరం ఎంత?
   ☐ 7.00 మీ. ☐ 7.4 మీ. ☐ 7.8 మీ.
3. ఒలింపిక్ క్రీడలలో పతకాలు ఇచ్చేపోటీగా టెన్నిస్ ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది?
   ☐ 1936 ☐ 1988 ☐ 1992
4. 1976 నుంచి ఒలింపిక్ క్రీడలలో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఎన్ని విభిన్న బాడీలిఫ్టింగ్ క్లాసులు (ఫెదర్ వెయిట్, లైట్ వెయిట్ మొ.) ప్రవేశపెట్టబడ్డాయి?
   ☐ 4 ☐ 6 ☐ 10
5. ఈ సంచికలోని న్యూట్రిన్ అడ్వర్టైజ్‌మెంట్‌లో మొత్తం ఎన్ని 'M'లున్నాయో లెక్కగట్టండి.
   ☐ 9 ☐ 4 ☐ 7

పోటీ నిబంధనలు: • న్యూట్రిన, చందమామ సంస్థల ఉద్యోగులు గాని, వారి బంధువులు గాని ఈ పోటీలో పాల్గొనకూడదు • న్యాయ నిర్ణేతలను ఎంపికచేసే హక్కు న్యూట్రిన సంస్థకు మాత్రమే ఉంటుంది • భారతీయ సంతతికి చెందిన 15 ఏళ్ళలోపు పిల్లలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు • పోటీని పొడిగించడం లేదా ముందుగానే ముగించే ప్రత్యేక హక్కు, ఒక్క న్యూట్రినకు మాత్రమే ఉంటుంది • వయస్సును ధ్రువపరచడానికి బర్త్ సర్టిఫికేటును జతపరచాలి • అన్నీ సరైనసమాధానాలుగల ఎంట్రీల నుంచి లాటరీ పద్ధతి ద్వారా విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది • విజేతలకు పోస్టు ద్వారా సమాచారం తెలియజేయబడుతుంది • బహుమతులకు బదులుగా నగదు ఇవ్వబడదు • బహుమతులకు ఇచ్చే గ్యారంటీ వాటి ఉత్పత్తిదారులకు సంబంధించినది మాత్రమే • ఒకపోటీదారు నెలకు ఒకే ఒక ఎంట్రీని మాత్రమే పంపాలి • అలాంటి ఒకటిరెండు పోటీలలో గానీ, మొత్తం ఆరుపోటీలలో గానీ పాల్గొనవచ్చు. • ఎంట్రీఫారాలతో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ అంగీకరించబడవు. ఎంట్రీ ఫారంలో మీ తండ్రి సంతకం, పోటీ నియమ నిబంధనలకు మీ అంగీకారంగా భావించబడుతుంది. • ముగింపు తేదీ తరవాత చేరే ఎంట్రీలు అంగీకరించబడవు. అన్నీ సరైనసమాధానాలు గల ఎంట్రీలు రానట్టయితే, ఎక్కువ సరైనసమాధానాలు గల ఎంట్రీల నుంచి డ్రా చేయడం జరుగుతుంది • న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.

ముగింపు తేదీ : 30 సెప్టెంబర్ 2004

పేరు : ....

వయస్సు : .... తరగతి : .... పుట్టిన తేదీ : ....

ఇంటి చిరునామా & పిన్‌కోడ్: ....

....

సంతకం : ....

పాఠకులకు కథల పోటీ (ఏప్రిల్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



న్యాయాధికారి ప్రశ్న వినగానే రెండవ వాడి గుండె దడదడలాడింది. వెన్నులో వణు కు ఆరంభవు య్యి ంది. ఏం చెబు దావూ అని కొద్దిసమితటపటాయ్యి ంచి, ''అయ్యా, కొద్ది రోజుల క్రితం వూ ఇంటి పెరటిలో వున్న వేపచెట్టు కింద పడుకుని ఉన్నప్పుడు ఒక కాకి ఈ ఉంగ రాన్ని నామీద జారవిడిచి వెళ్ళి పోయింది. బహుశా ఆ కాకి మెరిసే ఉంగరాన్ని ఏదో తినే వస్తువూఅను కుని తెచ్చి, కాదని తెలియు డంతో వూ పేరట్లో పిడేసీ మాటు ంది,'' అన్నాడు వణు కుతూ న్న కంఠస్వరంతో.

మొదటివాడు న్యాయాధికారితో, ''అయ్యా, క్షమించాలి. ఇది రాజుగారి ఉంగరం అయ్యి మూడడానికి ఏవూ త్రం అవకాశం లేదు. ఎందు కంటే, ఇది వూ తాతగారు వూ నాన్న గారికీ, వూ నాన్నగారు నాకూ ఇచ్చిన ఉంగరం,'' అన్నాడు వినయ ంగా.

కేవలం తన బెదిరింపుకు హడలిపోయి, రెండవవాడు 'కాకి కథ'తో అబద్ధం చెప్పాడని గ్రహించి, న్యాయూ ధికారి ఉంగరాన్ని మొదటివాడికి ఇప్పించాడు.

మోసంతో ఉంగరాన్ని కాజేయ చూసినందుకూ, అబద్ధం చెప్పినందుకూ రెండవవాడికి పిదివరహాలు జరివూ నా విధించాడు.

ఎస్.కె. సుల్తానా, కేరాఫ్ ఎస్.కె. కరిముల్లా
ప్రాథవు క పాఠశాల ఎదు రు, జెండాదిబ్బా
బుచ్చిరెడ్డి పాళెం (పోస్ట్), 524305 నెల్లూరు జిల్లా (ఆం. ప్ర)

వెండిదీపంకుందె!

హేలాపురి న్యాయాధికారి సమక్షంలో, ఒక వెండి దీపంకుందె దొంగతనం గురించి విచారణ జరుగుతున్నది. కుందె పోగొట్టుకున్న కేశవుడు, "అయ్యా! ఆ రోజు శ్రావణ శుక్రవారం. నా భార్య వ్రతం చేసుకుంటూ ముత్తైదువలను పేరంటానికి పిలిచింది. వ్రతం పూర్తయి పేరంటాళ్ళందరూ వెళ్ళిపోయాక చూసుకుంటే, అప్పుడు తెలిసింది దొంగతనం జరిగిన విషయం. ఆ దొంగిలించింది ఎవరో కాదు, మాధవుడి భార్య గుణవతి, ..." అంటూ ఇంకా చెప్పబోతూంటే- న్యాయాధికారి మధ్యలో అడ్డుపడి, "అయితే, ఆకుందె దొంగిలించింది మాధవుడి భార్య గుణవతి అని ఎలా అనుమానించావు?" అని అడిగాడు.

"అయ్యా! వారం రోజుల క్రితం గుణవతి ఇంట్లో జరిగిన శుభకార్యానికి, నా భార్య కూడా వెళ్ళింది. అప్పుడు పూజలో పెట్టబడివున్న, మా వెండి దీపంకుందెను, నా భార్య గుర్తించింది. దయచేసి దాన్ని మాకిప్పించండి," అన్నాడు కేశవుడు.

"అది మీదే అనడానికి గట్టి ఆధారం ఏమిటి? వెండి దీపంకుందెలు ఎన్ని ఇళ్ళల్లో లేవు?" అంటూ ప్రశ్నించాడు, న్యాయాధికారి.

"అయ్యా! మా దీపంకుందె ఓం ఆకారంలో వుంటుంది," అన్నాడు కేశవుడు.

"అలాగా!" అంటూ న్యాయాధికారి నవ్వి, "ఆ మాటకొస్తే, మా ఇంట్లోనూ ఓం ఆకారంలో వున్న దీపపుకుందె వున్నది," అన్నాడు.

"అయ్యా! ఆ విషయమే తమకు మనవిచేయబోయాను. తమరు అవరోధం కలిగించారు. వ్రతం రోజున మా ఇంట్లో దొంగిలించిన ఓం ఆకారపు దీపపుకుందెను, మాధవుడి భార్య తెలివిగా తమ భార్యగారికే అమ్మిందని తెలిసింది. ఇప్పుడది వాళ్ళింట్లోలేదు. తమ ఇంట్లోనే ఉంది," అన్నాడు కేశవుడు.

అది విన్న న్యాయాధికారితో పాటు, అక్కడవున్న వాళ్ళందరూ నివ్వెరపోయారు.

- కోనేనాగవెంకట ఆంజనేయులు





గోవర్ధనుడి ఎన్నిక

రంగాపితంలో గోవర్ధను డనే భాగ్యవంతు డున్నాడు. ఆయనకు నూరెకరాల పొలంతో పాటు , నాలు గు రకాల వ్యాపారాలు కూడా మున్నాయి . ఇవన్నీ చూ సు కునేందు కు ఆయ న వద్ద చాలా వు ంది నౌకర్లు పినిచేస్తు న్నారు . అయి తే, తనను కనిపెట్టు కుని మాటూ , తను చెప్పిన పనులు చేసే ఒక నమ్మకమైన వు నిషి కోసం ఆయ న చూ స్తు న్నాడు . ఆ విషియ ం తెలిసీ, ఆయ న వద్దకు సెతయ్య , భీవు య్య, రాజయ్య అనేవాళ్ళు వెళ్ళారు.

గోవర్ధను డు వు ందు గా సెతయ్యను పీలిచి, అత డి గు రించి చెప్పవు న్నాడు . సెతయ్య వినయ ంగా, ''నేను బాగా చదు మా కున్నాను . కలిగిన కుటు ంబంలో పుట్టాను . నా కాళ్ళ మీ ద నేను నిలబడాలని ఇలా వచ్చాను. మీరేపని చెప్పినా శ్రద్ధగా చేస్తాను. ఎందు కంటే, జీవితంలో పైకి రావాలంటే మీ వంటి గొప్పివారి దగ్గరే కదా నేర్చుకోవాలి!'' అన్నాడు .


''అయి తే, నీమాఇప్పిడే వూ ర్కాపితం వెళ్ళి రాములయ్యను కలుసుకో. నేను చెప్పానని ఆయ న వద్ద కొన్ని రోజులు ండి వంట చేయ డం నేర్చుకుని రా!'' అన్నాడు గోవర్ధనుడు వెంటనే.

''మీ క్కావలసింది అన్ని విధాలా సిహాయ కుడు గా మూడే వు నిషి కదా! మీ రు వంట గు రించి వూ ట్లాడడం ఆశ్చర్యంగా మూది,'' అన్నాడు సెతయ్య.

''ఇందు లో ఆశ్చర్యమే మీ లేదు . నేను ఇంటి వంటలే తప్పి బయ టితిళ్ళతినను . సొంత వ్యవహారాల మీ ద వు నం బయ ట తిరు గు తు న్నప్పిడు , నా భార్య నాతో పాటు మూడదు కదా! భోజనం వేళకు ఇల్లు చేరక పోతే, నువ్వే నాకు ఇంత ఉడకేసి పేట్టాలి,'' అన్నాడు గోవర్ధను డు .

''నాకు వంట చేయ డం రాదు . కానీ ఏదైనా క్షణాల మీద నేర్చుకోగలను. వంట కోసం వూ ర్కాపితం వెళ్ళడమెందుకు? మా

''వసుంధర''



అమ్మ ఎంతో రుచిగా వంట చేస్తుంది. ఆమె దగ్గర నేర్చుకుని వస్తాను," అన్నాడు సీతయ్య.

"ఎవరెంత రుచిగా వండినా, నాకు రాములయ్య వంటలే ఇష్టం. రాములయ్య దగ్గర నేర్చుకోవలసిన ఇంకో విశేషముంది. చుట్టుపక్కల మనకు ఏవి లభ్యమైతే వాటి నుంచే రకరకాల తినుబండారాలు చేయగలడు. నీళ్ళు, నిప్పు, ఉప్పు లేకుండా కూడా వంటలు చేయగలడు. రాములయ్య దగ్గర శిక్షణ పొందినవారు నడిసముద్రంలో చిక్కుకున్నా ఎడారిలో దారితప్పినా, చిట్టడవిలో ఇరుక్కుపోయినా సరే – తిండికి మాత్రం ఇబ్బంది పడరు. అందుకే, నిన్ను రాములయ్య వద్దకు పంపాలనుకుంటున్నాను," అన్నాడు గోవర్ధనుడు.

ఈ మాటలకు సీతయ్య నిరుత్సాహపడి, "అయ్యా! తమరివద్ద రకరకాల పనులు నేర్చుకుని, గొప్ప వ్యవహారవేత్తను కావాలనుకున్నాను. కానీ, తమరికి కావలసింది వంటవాడు; నా వంటి వాడు కాదు," అన్నాడు.

"నేను నిన్ను వ్యవహారవేత్తను చేయాలని పిలవలేదు!" అని గోవర్ధనుడు, సీతయ్యను పంపేసి భీమయ్యను పిలిచాడు.

భీమయ్య తన గురించి చెబుతూ, "నేను బాగా చదువుకున్నాను. ఎంతటి కష్టమైన పనైనా సులభంగా చేయగలనని, నా గురించి అంతా అంటారు. నాలుగైదు ఊళ్ళనుంచి కొందరు భాగ్యవంతులు, నాకు పని ఇస్తామని కబురు పెట్టారు. కానీ మీ గురించి గొప్పగా వినడం వల్ల, మీ వద్దనే పనిచేయాలని ఆశపడి ఇలా వచ్చాను," అన్నాడు.

అప్పుడు గోవర్ధనుడు, భీమయ్యకు, సీతయ్యకు చెప్పినట్లే రాములయ్య గురించి చెప్పాడు. భీమయ్య ఎంతో ఉత్సాహపడి, "ఇప్పటికే నాకు వంట బాగా వచ్చు. మా ఇంట్లో అమ్మకు నలతగా ఉంటే నేనే వంట చేసేవాణ్ణి. తమరి పుణ్యమా అని రాములయ్య దగ్గర, నా పాకశాస్త్ర ప్రావీణ్యానికి మరిన్ని మెరుగులు దిద్దుకోగలను," అన్నాడు.

గోవర్ధనుడు పెదవి విరిచి, "అయ్యో! రాములయ్య బొత్తిగా వంటరానివారికి మాత్రమే శిక్షణ ఇస్తాడు. నీకాయన వంట నేర్పడు," అన్నాడు.

భీమయ్య వెంటనే, "అయ్యా! నాకు వంట వచ్చిన విషయం రాములయ్యకు చెప్పను. నాకు బొత్తిగా వంటరాదని ఆయనకు చెప్పి శిక్షణ తీసుకుని వస్తాను," అన్నాడు.

"అసలు విషయం నీకు అర్థం కాలేదు. ఎంతో కొంత వంటచేయడం వచ్చిన వారికి



నేర్చుకుందావు న్నా రావు లయ్య పాకప్రా వీణ్యం అబ్బదు . కాబట్టి న మ్మానాకు పినికి రామా'' అన్నాడు గోవర్ధను డు .

భీవు య్య దీనంగా, ''అయ్యా! గొప్పిరు పొర్లు అబద్ధం చెప్పాను. నా చదు మకూడా అంతంత వూ త్రం. నాకు తవు ర పినిర్ల్యాస్తు, తవు వద్ద నవ్మకంగా పిడిమూటాన్త ,'' అన్నాడు .

గోవర్ధను డు తల అడ్డంగా వై పీ, ''నీమా నాకు అబద్ధాలు చెప్పావని వు ందే ఊహీం చాన్త . నీవు మొదట నీ గురించి అన్నీ నిజాలు చెప్పివుంటే, నేను తప్పిక పినికి తీసు కునే వాణ్ణి. నీవికవెళ్ళవచ్చు,'' అని భీవు య్యన పిరుశాడు .

తర్వాత రాజయ్య ఆయు న్ను కలు సు కుని, ''అయ్యా! నేన్రూబదవాణ్ణి. పిని శ్రద్ధగా చేస్తే మళ్ళీమళ్ళీ చెబుతారని నిర్లక్ష్యంగా చేయు డం వల్ల, ఎవరూ నాకేపనీ చెప్పేవారు కాదు . ఇంట్లో అవ్మానాన్నల పేత్తనం పొర్లు , అన్నావదినెల పెత్తనం వచ్చింది. నాకాళ్ళ వీు ద నన్ను నిలబడవు ని నన్ను ఇంట్లోంచి గెంటేశారు. అబద్ధాలు చెప్పి, మోసాలు చేసి కడు పునింపుకుందావు నిచూస్తు, నిజం తొందరగానే బయు టపిడి, అంతా నన్ను నవ్మడం వూనేశారు . చివరకు దొంగతనాలకు దిగాను. రెండుసార్లు పట్టుబడలేదు కానీ, వూ డోసిరి దొరికిపోయా ను . ఏడాది పాటు కారాగారంలో వతాడి కఠినశి ెలు అను భ వించాను . శి ెలతో పాటే వంటతో సిహా బోలెడు పిను లు నేర్చుకున్నాను . నా ప్రివర్త నకు వె చ్చి సన్ను కాస్తి ప్తు ంపు గా కారాగారు న్త ంచి విత్త దల చేశార్త . అయి తే, బయు టకు వచ్చాక, నేను దొంగనని ఎవరూ నాకు పిని ఇవ్వడంలేదు . తవు ర దయా ర్ద్రహి దయు లని తెలిసీ ఇలా వచ్చాను . తవు ర నాకు అవకాశమిస్తే, మిమ్మల్ని మెప్పించగలనన్నే నా నవ్మకం,'' అని తన గు రించిన వివరాలు చెప్పాడు.

అంతావిన్న గోవర్ధను డు , అతడికి రావు లయ్య గు రించి చెప్పి, ''నీకు ఇప్పటికే వంట వచ్చు కాబట్టి రావు లయ్య నీకు శి ెణ ఇవ్వడు. అబద్ధాలు చెప్పేవాళ్ళంటే నాకు పడదు. నేను నమ్మకస్థుడి కోసం వెతుకుతు న్నాను . కానీ నీమాదొంగతనాలు చేసీ కారా గారులో శి ెనను భవించి వచ్చామానీమానాకు తగిన వు నిషీవనిపీంచడంలేదు . ను వ్వే వు ంటామా'' అని ప్రిశ్నించాడు .

దీనికి బదు లు గా రాజయ్య, ''అయ్యా! తవు రికి రావు లయ్య వంట తెలు సు , నా వంట తెలియు దు . నేను కూడా రావు లయ్య


లాగే వండుతానేమో! తమరు నావంట రుచి చూసీ నచ్చకపోతే పనిలోకి తీసుకోకండి. అబద్ధాలు చెప్పేవాళ్ళంటే తమకు సరిపడదన్నారు. నన్ను కొన్నాళ్ళు పనిలో మూచుకుని, ఒక్క అబద్ధపుమాట నా నోటివెంటవస్తే, అప్పుడు పనిలోంచి తీసుయండి. మీ బోటి వారి వద్ద పనిచేసి మంచిపేరు తెచ్చుకుంటే, ఇతరులు కూడా నన్ను మెచ్చుకుని, నాకు పనిస్తారని అంటారు. తమరు నాకు ఒక అవకాశం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను," అన్నాడు.

గోవర్ధనుడు కాసేపాలోచించి రాజయ్యను పనిలోకి తీసుకున్నాడు.

ఇది తెలిసిన గోవర్ధనుడిభార్య కలవరపడుతూ, "కలిగినింటివాడైన సీతయ్యనూ, సచ్చరిత్ర కలిగిన భీమయ్యనూ వదిలి, అబద్ధాలపుట్టా, మోసగాడూ, దొంగా అయిన రాజయ్యను పనిలోకి తీసుకున్నారు. దీనివల్ల మనకు కీడు జరుగుతుందని, నాకు భయంగా మాది!" అన్నది.

గోవర్ధనుడు, భార్యను సిమ్ము దాయపిర్రస్తూ, "సెతయ్య కలిగినవాడు. నా దగ్గర అన్నీ నేర్చుకుని స్వతంత్రంగా బ్రతకడానికి వెళ్ళిపోతాడు. భీమయ్య తన అవసరం కోసం అబద్ధాలాడేతరహా మనిషి. అతడి అబద్ధాలను శిక్షించాలి. అప్పుడే అతడికి తన తప్పు తెలుస్తుంది. అందుకే నేనతణ్ణి పని ఇవ్వనని పిరుశాను. ఇక రాజయ్య విషయానికొస్తే - అతడు చాలా తప్పులు చేసి, వాటికి శిక్షనుభవించాడు. వాడిలో మంచి మార్పు వచ్చిందని కారాగారపుఅధికారులు కూడా తెలుసుకున్నారు. మీ ధుమ్మిక్కలి రాజయ్య తన గురించి ఏ చిన్న విషయమూ దాచకుండా తన నిజాలు తీని బుజుమక్కొనుకున్నాడు. కారాగారంలో మారిన తన ప్రవర్తన, నేర్చిన పనుల సహాయంతో నన్ను మెప్పించగలనన్న నమ్మకంతోమున్నాడు. ఆ నమ్మకానికి ప్రాణం పొయ్యడం మానవత్వమనిపించుకుంటుంది. అదీ కాక, మనం పనిలోంచి మానిస్తే, అది వరకే దొంగగా పేరుపడ్డ రాజయ్యకు వేరెవ్వరూ పని ఇవ్వరు కాబట్టి, అతడు మనల్నే అంటిపెట్టుకుని మాడే ప్రయత్నం చేస్తాడు," అన్నాడు.

ఆయననిర్ణయాన్ని భార్య మెచ్చుకున్నది. తర్వాత రాజయ్య, ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు.





భల్లూక మాంత్రికుడు

11


[రాజు ధు ర్ముఖు ధు అరణ్యాలు పట్టి తిరు గు తూ ండగా, అతడి కోటను సావు ంతరాజు ఆక్రవు ంచేశాధు. తన తల భల్లూకవూ ంత్రికుడిపిరం అయ్యేవు ంధు కొద్ది క్షణాలపాటైనా, తాను తిరిగి రాజు కావాలని అ తడు కోరాధు. త లారి భల్లూ కుడూ, ఉ గ్రదండు ధూ నగరంకేసీ వెళ్ళే సిరికి, కోట లోపిలిను ంచి కొందరు ఆశ్వికులూ, సైనికులూ బయు టికి వచ్చారు. తరవాత–]

~~ఈ~~ ఈటెలు పైకెత్తిపట్టుకుని వస్తున్న ఆశ్వికుల్నీ, వాళ్ళ పిక్కనే కత్తులు ధూసీ నడు స్తున్న కాల్బల సైనికుల్నీ చూసీ దొంగల నాయ కుడు నాగ వు ల్లూ, అతడి ఇద్దరు అను చరు లూ భయు కంపీతు లైపోయూ రు. వాళ్ళతో పాటు ఏను గు పీ ద వున్న ధు ర్ముఖు డి సైనికులు వూ త్రం ఒకక్షణకాలం నివ్వెరపోయి, ఏమి చేయుటమా అని గు సిగు సిలు ప్రారంభించారు.

నాగవు ల్ల అంతలోనే తేరు కుని, తన అను చరు లతో, "ఒరే, ఇంతవు ంది సావు ం తు డి సైనికులు యు ద్ధసిన్నద్ధులైఒక్కసారిగా వు న వీ దికి వస్తారను కోలేదు. అయి నా, వు నకొచ్చిన ప్రాణభయు ం ఏవీ లేదు, నా వూ ట నవ్ము ండి. తలారి భల్లూకుడూ, వు హా రా న్సు డు ఉగ్రదండుడూ మన వెన్నుకాచే మున్నారు," అన్నాడు.

"వు రి, ఏను గు ను వెంటనే వెనక్కి తిప్పే వు ంటావా, వు ల్లా?" అని దొంగల్లో ఒకడు అడిగాడు.

"ఊహూ, అలా చేస్తే అందరి ద ృష్టిలో వు నం ఒట్టి చవట వెధవలమైపోతాం. నేను వేసీన పిథకం ఏవూ త్రం పారు తుందో



ప్రయత్నం చేసి చూస్తాను. వికటాస్త్రం నన్ను కాపాడేందుకు భల్లూకుడూ, రాక్షసుడూ ఉండనే ఉన్నారు గదా," అన్నాడు నాగమల్లు.

"అయితే, ఆ సామంతుడి సైనికులు సమీపించకముందే ఏదో ఒకటి చేసెయ్యి," అని ఒక దొంగ గుసగుసలాడుతున్న సైనికులతో, "ఒరే, ఏమిటి మీ మంతనాలు! పారిపోయి శత్రుపక్షంలో చేరాలనుకుంటున్నారా? డొక్కలు చీరేయగలను," అంటూ కత్తి ఎత్తాడు.


నాగమల్లు కోపంగా ఒకసారి ఏనుగు మీద ఉన్న సైనికులిద్దరికేసి చూసి, చప్పున తలపాగా విప్పి, గాలిలో రెపరెపలాడిస్తూ, తమకేసి వస్తున్న సామంతుడి సైనికులతో, "మిత్రులుగా వస్తున్నాను, మీరున్న చోటనే ఆగండి! మీ రాజుగారెక్కడ? మేం పాతరాజు మృత్యుఖుణ్ణి ప్రాణాలతో బంధించి తెచ్చాం. ఏదైనా మంచి బహుమానం ఇస్తే, అతణ్ణి ఒప్పచెప్పి, మా దారిన మేం పోతాం," అన్నాడు.

ఆ మాటలు వింటూనే, వాళ్ళను సమీపిస్తున్న ఆశ్వికులూ, సైనికులూ ఆగిపోయారు. ఆశ్వికుల నాయకుడు మిగతా వాళ్ళనుంచి వేరుపడి, కొంచెం ముందుకు వచ్చి, "ఇందులో ఏదైనా మోసం లేదు గదా? కోట గోడల మీదనుంచి మీరంతా అరణ్యం దాటిరావటం మా రాజుగారూ, మంత్రిగారూ చూస్తూనే ఉన్నారు," అన్నాడు.

"మోసం చేయదలిస్తే, పట్టపగటివేళ ఇంత కొద్దిమందిమి, మీ కోటకేసి రాగలమా? మీరాక్రమించిన కోట పాత యజమాని అయిన మృత్యుఖరాజు బతికి ఉండటం, మీ రాజుకు ఏనాటికైనా ప్రమాదమే. అయినా ఒకవేళ మాకు తగిన బహుమతి ఇచ్చి, మృత్యుఖుణ్ణి కొనటం జరక్కపోతే, తిరిగి అరణ్యంలోకి పోతాం," అన్నాడు దొంగ నాగమల్లు.

ఆ మాటలతో ఆశ్వికుల నాయకుడు ఏమి చేయటమా అన్న ఆలోచనలో ఒకటి రెండు క్షణాలపాటు తల గోక్కుని, అది వీరలక్షణం కాదని గుర్తురాగా, గట్టిగా ఖాండ్రించి, మీసం మెలితిప్పి, కత్తి పైకెత్తి, "ఇంతకూ నీవెవరివి? నీ పేరేమిటో చెప్పావు కాదు," అన్నాడు.

నాగమల్లు, తలపాగా గట్టిగా బిగించి, "నాపేరు నాగమల్లు. అందరూ నన్ను నాగమల్లు దొర అంటూంటారు. అరణ్యంలో కనిపించే ఖరీదైన జంతువుల్నీ, విలువైన మనుషుల్నీ పట్టుకుని, కొనగలవాళ్ళకు అమ్ముతూండటం, నా వృత్తి," అన్నాడు,



"అలా చెప్పవేం! నువ్వు చెప్పిన సంగతేదో మా రాజుగారికి విన్నవిస్తాను," అంటూ అశ్వికుల నాయకుడు గుర్రాన్ని వెనక్కు తిప్పబోయినవాడల్లా ఆగి, "నీ వెనక దూరంగా గుంపుకట్టి వున్నవాళ్ళల్లో రాక్షసుడిలాంటి వాడూ, గొడ్డలి పట్టిన ఎలుగుబంటూ వున్నారు. వాళ్ళు నిజమైన రాక్షసుడూ, ఎలుగుబంటూ ఏనా లేక మా మంత్రిగారన్నట్టు వేషగాళ్ళా?" అని అడిగాడు.

"ఆ సంగతి తెలియాలంటే, మీ రాజుగారే స్వయంగా ఇక్కడికి రావటం మంచిది. వారి చేతి మీదుగానే బహుమతి డబ్బు తీసుకుని, పాత దుర్ముఖరాజును వారికి ఒప్పచెప్పి, రాక్షస, ఎలుగుబంటు వేషధారుల్ని వారికి పరిచయం చేస్తాను," అన్నాడు నాగమల్లు చిరునవ్వు నవ్వుతూ.


అశ్వికుల నాయకుడు తృప్తిగా ఓసారి తలాడించి, కత్తి పైకెత్తి సైనికులతో, "ఒరే, మీరున్న చోటునుంచి ఒక్క అడుగు ముందుగ్గాని వెనక్కుగాని వేశారో తలలు నేల రాలగలవు. మంత్రిగారు ఊహించినట్టు వాళ్ళు వేషగాళ్ళే. నేనిప్పుడే పోయి రాజుగారికి సంగతి సందర్భాలు చెప్పి వస్తాను," అంటూ గుర్రాన్ని తెరిచివున్న కోటద్వారం కేసి పరిగెత్తించాడు.

కోట బురుజు పక్కన నిలబడి అంతా గమనిస్తున్న సామంతుడు సూర్యభూపతీ, అతడి మంత్రీ అశ్వికనాయకుడు తమ దగ్గరకు రాగానే, "శత్రువుల మీద దాడి చేయటం మాని, వాళ్ళతో మంతనాలాడుతున్నావేమిటి?" అని అడిగారు కోపంగా.

అశ్వికుల నాయకుడు వాళ్ళకు సంగతంతా చెప్పి, "ఏదో కొంత ధనం బహుమతి ఇస్తే, దుర్ముఖరాజును మనపరం చేస్తామంటున్నారు, మహారాజా," అన్నాడు.

దుర్ముఖుడి పేరు వింటూనే సామంతుడు అదిరిపడి, "ఆ రాజు ఇంకా బతికే వున్నాడా! అరణ్యంలో ఏదో క్రూర మృగానికి ఆహారమైపోయాడని మన వేగులవాళ్ళు తెచ్చిన వార్త అబద్ధం అన్నమాట," అన్నాడు కోపంగా.

మంత్రి విచారంగా ముఖం పెట్టి, "మహారాజా, దీర్ఘంగా తరిచి చూడగా, వాడు నిజమైన రాక్షసుడనీ, ఆ ఎలుగుబంటు యుద్ధ విద్యలు నేర్చినదై వుంటుందనీ అనుమానం కలుగుతున్నది. అన్నిటికంటె పెద్ద సంశయం ఏమంటే; వాళ్ళు బంధించి తెచ్చామనేవాడు రాజు దుర్ముఖుడు కాకపోవచ్చని," అన్నాడు.



ఆ మాటలతో సామంతుడు సూర్యభూపతి కోపంకొద్దీ నిలువెల్లా వణికిపోతూ, "ఈ కోట ఆక్రమించిన తరవాత నిన్ను సలహాదారు పదవి నుంచి మంత్రి పదవిలాంటి ఉన్నత స్థాయికి తేవటం నాదే పొరపాటు. ఏ సామంత రాజుకో తప్పి, రాజుకు సలహాలివ్వటానికి నువ్వు అర్హుడివి కావు," అని అశ్వికనాయకుడితో, "మహాసేనానీ! పది మందైనా లేని ఆ చచ్చు వెధవలతో మనకు రాయబారాలేమిటి? మర్యాదగా లొంగిపొమ్మని హెచ్చరించి, లొంగకపోతే చుట్టుముట్టి పట్టుకుని, కోటలోకి ఈడ్చుకు రా," అన్నాడు.

"వాడు నిజమైన రాక్షసుడైతే ప్రమాదం గద, మహారాజా!" అన్నాడు అశ్వికనాయకుడు బొంగురుపోయిన గొంతుతో.


సూర్యభూపతి గట్టిగా ఓ మారు పళ్ళు కొరికి, "నీ వెంట వున్న సైన్యంతో ఒక్క రాక్షసుణ్ణి కాదు, నూరు మంది రాక్షసులనైనా పట్టి బంధించవచ్చు. నేనే స్వయంగా వస్తాను. ఎక్కడ నా యుద్ధాశ్వం?" అంటూ బురుజు మీది నుంచి గబగబా కిందికి దిగాడు.

సేవకుడొకడు గుర్రాన్ని తీసుకురాగానే సూర్యభూపతి ఎగిరి దాని వీపుమీద కూర్చున్నాడు. మంత్రి అందుబాటులో ఉన్న మరో గుర్రాన్ని ఎక్కాడు. ముందు సామంతుడూ, పక్కలన మంత్రీ, సేనానీ బయలుదేరి, కోట ద్వారం దాటి మైదాన ప్రదేశానికి వచ్చారు.

వాళ్ళు రావటం చూస్తూనే దొంగ నాగమల్లు ఉత్సాహంతో, "ఆహా, నా పథకం పారింది! రాజైన సామంతుడూ, మంత్రీ, సేనానీ మన వలలో చిక్కబోతున్నారు," అన్నాడు.

సామంతుడు సూర్యభూపతి, నాగమల్లు ఏనుగును సమీపించి, "ఒరే, నువ్వు చెప్పినదంతా, మా మహాసేనాని విన్నవించగా, చిత్తగించాను. నా రాజ్యంలో, నా కోట ముందు చేరి, మహారాజునైన నాతో బేరసారాలాడ చూస్తావా? వెంటనే పోయి, ఆ ఏనుగుల మీద ఉన్న దుర్ముఖుడితో పాటు, వేషగాళ్ళను కూడా పిలుచుకురా. కోట ప్రవేశించాక, నీకూ, ఆ రాక్షసి, ఎలుగుబంటి వేషాలు కట్టిన వాళ్ళకూ తగిన బహుమతులిస్తాను. దుర్ముఖుడి తల కోటకొమ్ముకు కట్టాలో, ద్వారానికి వేళ్ళాడదీయాలో తరవాత నిర్ణయిస్తాను," అన్నాడు.

సామంతరాజు ఇలా అనేసరికి, దొంగ నాగమల్లుకు తను వేసిన పథకం పారే అవకాశం లేదని తెలిసిపోయింది. వాడికి అటు దుర్ముఖరాజు మీదగాని, ఇటు అతడి కోట



ఆక్రమించిన సూర్యభూపతి సేన గాని ప్రత్యే కించి ద్వేషం, గౌరవభావాలంటూ ఏవీ లేమా సూర్యభూపతి అహంకారంకొద్దీ రాజ్యపు ఉగ్రదండుణ్ణి గాని, తలారి భల్లూకుణ్ణిగాని అవమానించటం జరిగితే, పెద్ద రక్తపాతం జరిగి పోతుంది. అది జరగటం దొంగ నాగ ముల్లుకు ఇష్టం లేదు.

అంతలో, ఏనుగు మీద ఉన్న దుర్ముఖుడి సైనికులిద్దరూ చప్పున కత్తులు దూసి, "దుర్ముఖ మహారాజుకూ, జై" అంటూ లేచి నిలబడి, సామంతుడితో, "ఓయ్, సూర్యభూపతీ! నీకు చావుతప్పదు. దుర్ముఖ మహారాజుకు సాయంగా వచ్చిన వాళ్ళు నిజమైన రాజ్యభూ, మంత్రశక్తులు గల తలారి భల్లూకుడూ!" అంటూ కేక పెట్టారు.

'దుర్ముఖ మహారాజుకూ, జై' అన్న కేక వింటూనే కోపోద్రేకంలో మతిపోగొట్టుకున్న సామంతుడు సూర్యభూపతి, పక్కనున్న మంత్రి, సేనానాయకులతో, "ఈ పొగరు బోతులకూ, ఆ వెనక నిలబడి వినోదం చూస్తున్న వేషగాళ్ళకూ నా శక్తి ఎలాంటిదో తెలియజెప్పాలి. వెంటనే కొందరు అశ్వికుల్నీ, కాల్బల సైనికుల్నీ పిలిచి, వీళ్ళను తిరిగి అరణ్యంలోకి పారిపోకుండా చుట్టుముట్టమనండి," అంటూ అరిచి, కత్తి పైకెత్తి, దొంగ నాగముల్లు ఉన్న ఏనుగు కేసి గుర్రాన్ని ఉరి కించాడు.

రానున్న ప్రమాదాన్ని క్షణంలో గ్రహించిన నాగముల్లు, చప్పున ఏనుగును అదిలించి వెనక్కు తిప్పి, ఉగ్రదండుడూ, తలారి భల్లూకుడూ వున్న చోటుకు దాన్ని పరిగెత్తిస్తూ, "తలారి భల్లూక ప్రభో! నా పథకం బెడిసి కొట్టింది! సామంతుడు మనమీదికి మొత్తం సైన్యాన్ని ఉసిగొల్పుతున్నాడు," అంటూ పెద్ద కేక పెట్టాడు.

తనలో రాజభక్తి కొరవడ లేదని నిరూపించేందుకు ఇదే అవకాశం అనుకుంటూ మంత్రి, గుర్రాన్ని గట్టిగా కొట్టి, నాగముల్లు ఏనుగు వెనకపరిగెత్తిస్తూ, "ఒరే, దేశద్రోహు లారా, ఆగండి! మీ అందరినీ సూర్యభూపతి మహారాజు శిరచ్ఛేదాలు చేయించిగాని వదలరు!" అంటూ వెర్రిగా అరవసాగాడు.

ఈ లోపల సేనానాయకుడు దూరంగా ఉన్న సైన్యాన్ని ముందుకు రావలసిందిగా ఆజ్ఞాపించాడు. అంతలో ముందు మంత్రీ కొంచెం వెనకగా సామంతుడు సూర్యభూపతీ; ఉగ్రదండుడూ, తలారి భల్లూకుడూ ఉన్న చోటు చేరారు.

తన కోట ఆక్రమించిన సూర్యభూపతిని చూస్తూనే రాజు దుర్ముఖుడు ఉగ్రుడైపోయి, కత్తి దూసి ఏనుగు మీద నిలబడి, "ఒరే, సామంత భూపతీ! నేను పర రాజ్యాలను జయించటానికి వెళ్ళిన అదను చూసి, నా కోటనే ఆక్రమిస్తావా? ఇదుగో, నీ తల నిలువునా నరకబోతున్నాను," అంటూ పక్కనున్న సైనికులు వారిస్తున్నా వినకుండా, ఏనుగు మీది నుంచి, సామంతుడి గుర్రం మీదికి దూకే ప్రయత్నంలో నేలమీద బోర్లా పడుతూనే, చప్పున లేచి నిలబడ్డాడు.


అది చూస్తూనే తలారి భల్లూకుడు గట్టిగా చప్పట్లు చరుస్తూ, "ఆహా, ఏమి సాహసం! అరణ్యంలో చిరుతపులిని ఎదిరించి నిలబడలేని రాజు దుర్ముఖుడు, ఇప్పుడు తన కోట కంటబడి, సింహాసనం గుర్తుకు రాగానే, శత్రువు మీదికి కుప్పించి దూకుతున్నాడు," అన్నాడు.

తన శత్రువు కిందపడటం చూస్తూనే, సామంతుడు, "ఆహా, వ్రణశేషం, శత్రుశేషం ప్రాణాపాయకరం అన్నారు, పెద్దలు. ఇదె, నీ తల తెగిపడబోతున్నది!" అంటూ కత్తి చాచి, దుర్ముఖుడికేసి గుర్రాన్ని దూకించాడు. అదే సమయంలో ఏనుగు మీద తలారి భల్లూకుడి ముందు కూర్చునివున్న ఆటవికుడు బాణం ఎక్కుపెట్టి "తలారి భల్లూకయ్యకూ, జే!" అంటూ సామంతుడికేసి వదిలాడు. బాణం గురి తప్పి సామంతుడు ఎక్కివున్న గుర్రం నుదుట గుచ్చుకున్నది. గుర్రం పెద్దగా సకిలిస్తూ వెనక కాళ్ళ మీద లేచింది.

సామంత సూర్యభూపతి కింద పడబోయినవాడల్లా, కళ్ళాలు గట్టిగా పట్టుకుని ప్రమాదం తప్పించుకున్నాడు. ఈ లోపల దుర్ముఖుడు, మంత్రిని ఒక్క పిడికిలిపోటుతో గుర్రం మీదనుంచి కిందికి పడగొట్టి, అతడి గుర్రాన్ని ఎక్కి, సామంతుడికేసి పరిగెత్తించాడు.


తాను శత్రువుల మధ్య చిక్కుకుపోయానని గ్రహించిన సామంతుడు, గుర్రాన్ని కోటకేసి పరిగెత్తిస్తూ, సైనికులను హెచ్చరించసాగాడు. రాజు దుర్ముఖుడు గుర్రాన్ని గట్టిగా అదిలించి, కత్తి పైకెత్తి, "ఒరే, సామంత భూపతీ, పిరికిపందా, ఆగు! ఆగు!" అంటూ వెంటబడ్డాడు. (ఇంకావుంది)





ఆత్మాభిమాని!

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, అర్ధరాత్రివేళ భీతికొలిపే ఈ శ్మశానంలో ఏ ఉదాత్త లక్ష్యసాధన కోసం నువ్విలా అచంచల దీక్షతో శ్రమపడుతున్నావో నాకు తెలియదు. ఆత్మాభిమానం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అంటూ గొప్ప గొప్ప ఆదర్శాలను, లక్ష్యాలను సాధించితీరాలని వీరావేశంతో మాట్లాడే వ్యక్తులు కొందరు, పరిస్థితులు కొద్దిగా తారుమారైతే చాలు, వాటన్నిటికీ స్వస్తి పలికి భిన్నమార్గాన ప్రవర్తిస్తూ ఉంటారు.



ఇందు కు ఉదాహిరణగా గిరిధరు డనే ఒక కోయయువకుడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్ప సాగాడు :


భార్గవకోన సావు ంతు కోయ దొర కొండ దేవుడి ఏకైక సంతానం గిరిధరు డు . పిసీ ప్రాయు ం న ంచే అతడిలోస్వాభివూ నం పాలె క్కువ. తాను కోయదొర కొడుకైనప్పటికీ, ఏవూ త్రం అహింభావం లేకుండా, కోనలోని తన ఈడు య్ు వకులందరితోనూ , కలిసీ మెలిసి తిరు గు తూ , వీలైనప్పుడల్లా వారికి వు నిషికి ఉండవలసీన ఆత్మాభివూ నుగు రించి చెబుతూండేవాడు.

వ్ఁటా భార్గవీవూ త జాతర సిందర్భంగా య్ు వకుల వు ధ్య కత్రసావు , కత్తిసావు , విలు విద్యాపాటవ పాటీలు జరిగేవి. ఆ పాటీల్లో గెలుపొందేవారిని గొప్పగా సత్కరించేవారు . గెలుపొందిన ఒక్కొక్కవీరుడూ తన జాతి వివు క్తికోసం ఒక్కొక్క బల్లెం కావాలని గిరిధ రు డు ఉత్తేజ పిరిచేవాడు . అవూ ట వినగానే అక్కడ చేరిన వారందరూ పిట్టరాని ఆనందోత్సా హాలతో కోన మారుమోగేలా చప్పట్లు కొట్టే వారు .

నాలుగువైపులా కొండలు గల భార్గవ కోనకు దక్షిణం వైపునుంచి మాత్రం లోపలికి సిన్నటి కన్ను లా వూ ర్గం ఉండేది. ఆ వూ ర్గా నికి ఆవల కాంచనమిత రాజ్యం ఉండేది. కాంచనమిత్రాన్ని ప్రిస్తుతం కనకసు డు పిరి పాలిస్తున్నాడు . అయు న వు త్తాత కాలం న ంచే భార్గవకోన కాంచనమితికి సావు ంత ప్రాంతంగా ఉంటు న్నది. అంతకు పై ర్వం కోనప్రిజలు సిర్వ స్వితంత్రాలతో జీవించే వారు . తవు కోన సావు ంత ప్రాంతంగా ఎలా మారిందో చెప్పమని గిరిధరుడు తండ్రినీ, కులపేద్దలనూ పిలు వూ ర్లు అడిగాడు . అది పిరవు రహిస్యవు నీ దానిని చెబితే తవు కులానికే అరిష్టవు నీ, భార్గవీవూ త ఆగ్ర హానికి గురై తమ బతుకులు కష్టాల పాలవు తాయనీ, ఎవరూ చెప్పలేదు.

భార్గవీవూ త ఆలయ పు వ ద్ధపి జారి అవ సానదశలో ఉండగా, గిరిధరు డు అయు న వద్దకు వెళ్ళి, అసిలు కారణం చెప్పివు ని ప్రాథేయు పిడ్డాడు . గిరిధరు డి స్వాతంత్ర్యకాం", ధైర్యసాహసాలు అంటే పూజారికి చెప్పలే నంత వు క్కువ. ఆ కారణంగా పి జారి అసిలు సంగతి చెప్పి కన్నుమూశాడు.

భార్గవకోన పుట్ట తేనెకూ, వివిధ ఫలవృక్షా లకూ, రకరకాల జంతు వుులకూ నిలయు ం.



అక్కడ లభించని ఔషధీ మూలికలంటూ లేమూఆ సింగతి తెలిసిన కాంచనమిఠి సైని కులు తరచూ భార్గవకోన మీ ద పడి, కోయ లను హింసించి, వాళ్ళు సేకరించిన పుట్ట తేనెనూ, దుప్పి కొమ్ములనూ, జంతు చర్మా లనూ దోచుకుని వెళ్ళేవారు. కోనలో లభించే వాటితో పొట్టపోసు కునే కోయ లకు ఏం చేయా లో తోచలేదు.

ఎప్పటిలా ఆ యే డూ భార్గవీమా త జాతర వచ్చింది. దానిని చూ డడానికి కొందరు కాంచనమిఠి సైనికులతో పాటు దళాధిపతి కూడా వచ్చాడు. భార్గవీ మా తకు కుంకు మా ర్చన జరు గు తూ ండగా, ఆలయ పూ జా రికి హఠాత్తుగా పూ నకం వచ్చి, ''ఒరే, ఈ నా కోనలో నా బిడ్డలైన మీ రంతా క్షే మం గా ఉండా లంటే, ఒకమా ట చెబు తాను వింటారా?'' అని అడిగాడు.

''వింటాం. చెప్పు తల్లీ,'' అన్నాడు కోయ పెద్ద.

''ఈ రోజు నుంచీ ప్రతి పౌర్ణమి కీ, మీ రు సేకరించిన మూడు కడవల పుట్టతేనె, ముప్పై మూ డు దుప్పికొమ్ములూ, మూ డు గంపల ఔషధీ మూ లికలూ, నా పాదాల వద్దనుంచి, వాటిని రాజభటు లకు అప్పగించాలి. ఈ నిబంధనను మహారాజే స్వయం గా సడలించి మీ కు విము క్తి కలిగిస్తే తప్ప, ఈనియమా న్ని అతిక్రమిం చారో అరిష్టం తప్పదు. సరేనా?'' అని అడిగాడు పూ నకం వచ్చిన పూ జారి ఊగు తూ.

''అలాగే! తమ ఆజ్ఞను సారమే చేస్తాం,'' అన్నాడు కోయ పెద్ద.

మి గిలిన వారందరూ, ''చిత్తం, చిత్తం,'' అంటూ భయ భక్తులతో లెంపలు వేసు కున్నారు.

సైనికుల దళపతి అంగీకార సూ చకంగా తలపంకించాడు.

ఆ రోజును ంచి భార్గవకోన కాంచనమిఠి సామం త ప్రాంతంగా మా రింది. ఆ తరవాత రాజభటు లు కోయ లను హింసించడం తగ్గింది కాని, తాము కష్టపడి సంపాదించే తేనె, ఫలాలు, ఔషధీ మూలికలు మొదలైనవాటిని ప్రతి పౌర్ణమి నాడూ రాజభటు లకు అప్ప గిస్తూ రాసాగారు.

గిరిధరు డు ఈ పద్ధతిని సహించలేక పోయా డు. ''అడవితల్లి ఇస్తోంది. కష్టపడి మ నం సంకరిస్తున్నాం. వాటిని రాజభటు లకు అప్పగించి, మ నం కాలే కడు పుతో బాధపడి



బత్తు కులు ఎందు కు సాగించాలి? కలిసి కట్టుగా కాదంటే రాజభటు లేం చేయ్య గలర ?'' అనేవాడు ఆవేశంగా.

''వద్దు నాయనా, ఇది నిప్పుతో చెలగాటం. రాజుగారి సైనిక బలం ముందు మనమెంత? చీల్చి చెండాడగలరు,'' అనేవాడు తండ్రి కొడు కును ఓదార్చు స్తూ.

ఒకనాడు గిరిధరు డు ఈ విషయ ంగా మా ట్లాడు తూ, ''నేనేస్వయంగావెళ్ళి రాజును దర్శించి, మ న కష్టాలు మ నవి చేస్తాను ,'' అన్నాడు తండ్రితో.

''రాజుగారే మ నసు కరిగి మ న ప్రార్థన మ న్నిస్తే సిమ్యా లేదు . వినయ ంగా ప్రార్థించి చూ డు ,'' అని సిలహా ఇచ్చాడు తండ్రి.

మ రు నాడే గిరిధరు డు మ రిద్దరు మి త్రు లతో కలిసి, రాజధానికి చేరి, రాజును దర్శించి తమ ప్రజల కష్టాలను తెలియ జేశాడు .

అంతావిన్న కనకసున మ హారాజు, ''భార్గవ కోన మా సామ ంత ప్రాంతం. దాని మీ ది సిర్వహిక్కులూ మావే. కప్పం చెల్లించడం ఇష్టం లేకపోతే, కోనను వదిలి వెళ్ళిపొండి,'' అన్నాడు కఠినస్వరంతో.

''భార్గవకోన మా కు జన్మనిచ్చిన తల్లి. దానిని వదిలివెళ్ళలేము ప్రభూ! మ న్నించండి,'' అంటూ గిరిధరు డు రాజుకు నమ స్కరించి, సభాభవనం నుంచి వెలుపలికి వచ్చాడు.


వారం రోజులు గడిచాయి . ఒకనాడు రాజు కొలు వుతీరిఉండగా, ఒక కోయ యు వకుడు రాజదర్శనానికి వచ్చి, ఆయ నకు నమ స్క రించి, ఒక లేఖను అందించాడు . రాజు లేఖను చదివాడు : ''రాజా, మా తా తరాలకు పై ర్వం ఎప్పుడో పై నకం పై నిన పై జారి బెదిరింపుకు జడు సి కుని ఇచ్చిన మా టకు కట్టుబడి, మా కోనవాసు లు ఇంకా మీ కు కప్పం చెల్లిస్తూ, కడగండ్ల పాలమవు న్నారు . మా ప్రార్థనను నేను స్వయ ంగా వచ్చి తమ కు విన్నవించు కున్నప్పటికీ, తమ రు దానిని మ న్నించడానికి వి ము ఖత చూ పిడం మా దు రద ష్టం. ఇప్పుడు స్వేచ్ఛ సాధించి తీరా లన్న కాం క్షతో మా వాళ్ళు మీ సైనికులను ఎదు ర్కొని ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్నారు . అయి తే, రక్తపాతం జరగడం నాకిష్టంలేదు . అందు కే ఒక ఉపాయ ం ఆలో చించాను . కోయ యు వకుల తరఫున మీ వీరు లలో ఎవరితోనైనా ద్వంద్వయు ద్ధం చేయ డానికి నేను సిద్ధంగా ఉన్నాను . కత్తి యు ద్ధంలో నేను జయిస్తే మా కోనకుస్వేచ్ఛ నివ్వండి. ఒక వేళ నేను గనక ఓడిపోతే, ఆ

´ఐవే వే వు ందరం కోనవిడిచి వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉన్నాం. నా అభ్యర్థనను ప్రిభు మఱు వు న్నించగలరని విశ్వసిస్తున్నాను. పోటీ జరు గను న్న స్థిలం, సివు యు ం తెలియు జేయు గలరని ఎదు రు చూ స్తున్నాను . ఇట్లు భార్గవకోన గిరిధరు డు ."

లేఖను చదివినరాజు కళ్ళు ఎర్ర పేక్కాయి. కొంతసుపిూచక్షనం వహించి తల పింకిస్తూ, "సిరే, రాను న్న పౌర్ణవి నాటిసాయు ంకాలం రాజధానీ నగరంలోని మైదానంలోనే పోటీ. గిరిధరుణ్ణి రమ్మని చెప్పు," అన్నాడు.

రాజు చెప్పిన ప్రికారం పౌర్ణవి నాడు పోటీకి అన్ని ఏర్పాట్లూ జరిగాయి. ఇద్దరు వి త్రులతో కలిసి వచ్చిన గిరిధరు డు ఉత్సాహిలగా మైదానంలో అడుగుపెట్టగానే, రాజభటులు అతన్ని చుట్టుముట్టి బంధించి పెడరెక్కలు విరిచికట్టారు . ఈ అనూహ్య పిరిణావూనికి దిగ్భ్రాంతి చెందిన గిరిధరుడు, అప్పుడే అక్కడికి వచ్చిన రాజుకేసీ కోపావేశంతో చూశాడు .

రాజూబాళనగా నవ్వుతూ, "గిరిధరా, నీ ధైర్య సాహసాలు మెచ్చతగినవే. కాని అవి రాజధిక్కారానికి దారితీసి, నీ ప్రాణానికే వుప్పిగా పిరిణవి ంచాయి. వు ల్లను వు ల్లతోనే తొలగించాలి. అదే ాత్ర ధర్మం. తరతరాలు గా ప్రిశాంతంగా బతు కుతూ న్న అవూ యు క ప్రిజల వు ధ్య ఆత్మాభివూ నం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అంటూ కల్లబొల్లి వూ టలతో అలజడి సి ష్టిస్తూన్న నువ్వూ ´వూ ర్ఖుడివి కావూఈ ´ఐవే నీ శిరశ్ఛేదం చేయి ంచ గలను. కాని, అనవసిర రక్తపాతం నాకూ సివ్మతంకాదు. అందు కే నీలాగే ప్రిత్యావ్నాయు ం



ఆలోచించాను. ఇంత దూరం వచ్చిన నీ ప్రజలను కట్టడి చేయడం కూడా అంత సులభసాధ్యం కాదు. వారికి నువ్వు కోరిన స్వేచ్ఛ నిస్తాను. అయితే ఒక నిబంధన!'' అన్నాడు.

''ఏమిటది?'' అని అడిగాడు గిరిధరుడు.

''నీ జన్మభూమి భార్గవకోనకు స్వతంత్రం ఇవ్వాలంటే, నువ్వు నీ జీవితాంతం రాజభవనంలోని పరిచారకులకు పరిచర్యలు చేస్తూ బానిసగా పడి ఉండాలి! సమ్మతమేనా?'' అని అడిగాడు రాజు.

ఆ మాటకు ఉలిక్కిపడిన గిరిధరుడు, మరుక్షణమే తేరుకుని, ''మీ నిబంధనకు మనస్ఫూర్తిగా సమ్మతిస్తున్నాను, ప్రభూ!'' అన్నాడు నమ్రతతో.

బేతాళుడు ఈ కథ చెప్పి, ''రాజా, బాల్యం నుంచి అసమాన ఆత్మాభిమానిగా పేరు గాంచిన గిరిధరుడు జీవితాంతం బానిస బతుకు సాగించడానికి సిద్ధపడడం విడ్డూరం కాదా? హఠాత్తుగా అతనిలో వచ్చిన విపరీతమైన ఈ మార్పుకు కారణం ఏమిటి? ప్రాణభీతా? లేక పరిస్థితులకు తలవంచక తప్పదన్న అనుభవజ్ఞానమా? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది,'' అన్నాడు.

దానికి విక్రమార్కుడు, ''గిరిధరుడిలో ఎలాంటి మార్పూ రాలేదు. తన జాతి జనులకు స్వేచ్ఛ కలిగించాలన్నది అతడి జీవితలక్ష్యం. చివరికి దాన్ని సాధించాడు. అందుకు అతడు తన స్వేచ్ఛనే మూల్యంగా చెల్లించాడు. అతడిలో ప్రాణభీతి అన్నది లవలేశం కూడా లేదు. కుటుంబగౌరవం కోసం వ్యక్తిగత అభిమానం చంపుకోవడం; ఒక ఊరి గౌరవం కాపాడడానికి ఒక కుటుంబం అవమానం పాలు కావడం; ఒక రాజ్య గౌరవం నిలబెట్టడానికి ఒక ఊరు అగౌరవ పడడం ఉదాత్తమైన త్యాగం అవుతుందే తప్ప, పరిస్థితులకు తలవంచడం అనిపించుకోదు. తన జాతి విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత ఆత్మాభిమాని గిరిధరుడు,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం: 'మంజుభారతి' రచన]



ఉత్తమ ఉపాధ్యాయుడు అంటే ....?



భారత రాష్ట్రపతి డా. ఎ. పీ. జె. అబ్దుల్ కలాం విద్యార్థి దశలో మూడు ముఖ్యమైన సంఘటనలు జరిగాయి :

అవి మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలిరోజులు. పంచాయతీ బోర్డు ఎన్నికలు జరిగాయి. అబ్దుల్ కలాం తండ్రి జనాబ్ అవుల్ ఫకీర్ జైనులబ్దీన రామేశ్వరం నుంచి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగా ఎన్నికయ్యారు. కులం, మతం, ఆర్థిక స్థితి ప్రాతిపదిక మీద కాకుండా ఉన్నత ఆశయాలు గల మంచి మనిషిగా ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు.

ఆరోజు సాయంకాలం అబ్దుల్ కలాం ఇంట్లో కిరసనాయిల్ దీపం వెలుగులో చదువుతున్నాడు. ఎవరో తలుపు మీటిన చప్పుడయింది. తరవాత ఒక అపరిచిత వ్యక్తి లోపలికి వచ్చి నాన్నగారికి ఏదో ఇవ్వాలని చెప్పాడు. నాన్నగారు నమాజుకు వెళ్ళారు. తల్లి కూడా లోపల ప్రార్థన చేస్తోంది. అందువల్ల, వచ్చిన వ్యక్తి తెచ్చిన దాన్ని మంచం మీద పెట్టివెళ్ళమని కలాం యథాలాపంగా చెప్పాడు. వచ్చిన పెద్దమనిషి అలాగే చేశాడు.

కలాం తండ్రి రాగానే మంచం మీద ఉన్న పాకెట్‌ను చూసి, ''ఏమిటిది? దీనిని ఎవరు ఇక్కడ పెట్టారు?'' అని అడిగాడు. ''ఎవరో ఒక పెద్ద మనిషి వచ్చి పెట్టివెళ్ళారు,'' అన్నాడు అబ్దుల్ కలాం. తండ్రి పాకెట్‌ను విప్పి చూశాడు. అందులో ఒక ఖరీదైన పంచ, శాలువ, పళ్ళు, స్వీట్స్ ఒక చీటీ ఉన్నాయి. అంతే, ఆయన పట్టరాని కోపంతో కొడుకును కొట్టడం ప్రారంభించాడు. అలికిడి విని లోపలి నుంచి వచ్చిన తల్లి, బిడ్డను కొట్టవద్దని భర్తను వేడుకున్నది. ఇందులో బిడ్డ తప్పేమీ లేదన్నది. కొంతసేపటికి శాంతించిన తండ్రి, ఇస్లామిక్ హదీత్ నుంచి ఒక వాక్యాన్ని ఉటంకిస్తూ, అల్లా మనకొక పదవిని ఇచ్చాడంటే, మన అవసరాలన్నిటినీ కూడా ఆయనే సమకూరుస్తాడు. అంతకన్నా ఎక్కువ ఆశించినట్టయితే అది అన్యాయార్జితమే అవుతుంది అని వివరించి, కొడుకుతో, ''ఎవరైనా మనకు ఏదైనా కానుక ఇస్తున్నారంటే దానివెనక ఏదో ఉద్దేశం ఉంటుంది. మన నుంచి ఏదో ఆశిస్తున్నారన్న మాట. అందువల్ల కానుకలు పుచ్చుకోవడం మహాపాపం!'' అన్నాడు.

తండ్రి ఆగ్రహంతో తనను కొట్టినందుకు అబ్దుల్ కలాం విచారపడలేదు. తండ్రి పట్ల కోపం పెంచుకోలేదు. పైగా, చాలా విలువైన గుణపాఠం నేర్చుకున్నట్టు ఎంతగానో సంబరపడ్డాడు. ఈ సంఘటన ఆయన హృదయంపై చెరగని ముద్ర వేసింది.

రెండవ సంఘటన ఆయన జీవితాన్ని కొత్త మలుపు తిప్పింది. ఆయన అప్పుడు ఐదవ తరగతి చదువుతున్నాడు. వాళ్ళకు శివసుబ్రహ్మణ్య అయ్యర్ అనే ఒక మంచి ఉపాధ్యాయుడు ఉండేవాడు. ఒక రోజు ఆయన పక్షి ఎగిరే విధానాన్ని విద్యార్థులకు బోధిస్తున్నాడు. బోర్డు మీద అందమైన పక్షి బొమ్మ గీశాడు. తల, రెక్కలు, తోక, కాళ్ళు అంటూ శరీర భాగాల పేర్లు రాశాడు. పక్షులు మొదట పైకి లేచి ఆ తరవాత ఎలా ఎగురుతాయి? ఎగురుతూ దిశలను ఎలా మార్చుకుంటాయి? గుంపులు గుంపులుగా ఎలా ఎగురుతాయి? మొదలైన విషయాలను వివరించాడు.



పిల్లలు అమిత ఆసక్తితో, ఏకాగ్రతగా విన్నారు. అంతా అయ్యాక, "పక్షులు ఎలా ఎగరగలుగుతున్నాయో ఇప్పుడు అర్థమయిందా?" అని అడిగాడు ఉపాధ్యాయుడు. తరగతి గదిలో నిశ్శబ్దం. అబ్దుల్ కలాం లేచి నిలబడి, "అర్థం కాలేదు సార్," అన్నాడు. ఉపాధ్యాయుడు ఇతర విద్యార్థుల కేసి చూశాడు. అందరూ అర్థం కాలేదనే చెప్పారు. ఉపాధ్యాయుడు ఆందోళన పడలేదు; ఆగ్రహం చెందలేదు. ప్రసన్నంగా తల పంకించి, "సరే, ఇవాళ సాయంకాలం బీచ్‌కి వెళదాం," అన్నాడు.

బీచ్‌కి చేరాక ఉపాధ్యాయుడు సముద్ర జలాల మీద విడివిడిగా, గుంపులు గుంపులుగా ఎగురుతూన్న సముద్ర పక్షులను చూపాడు. పిల్లలు అమితానందం చెందారు. పక్షులు ఎలా రెక్కలల్లార్చేదీ, ఎగిరే దిశను మార్చుకోవడానికి తోకలను ఎలా తిప్పేదీ పరిశీలించి చూడమన్నాడు. వివరణ ఇచ్చాడు. ఎగిరే శక్తినిచ్చే 'ఇంజిన్' పక్షి లోపలే ఉందనీ, కావలసిందల్లా ఎగరాలనే సంకల్పం మాత్రమే అని విశదీకరించాడు. ఇళ్ళకు చేరేలోగా పిల్లలు ఎగిరే చలన గతిని గురించి కొంత తెలుసుకున్నారు. అదొక ప్రత్యక్ష పాఠం. తరగతి గదిలోపల మనం చెప్పిన పాఠాలు అవగాహన చేయలేని విషయాన్ని సముద్ర తీరంలో ఏదో మనసుకు హత్తుకునేలా నేర్పించాడు ఉపాధ్యాయుడు. శివసుబ్రహ్మణ్య అయ్యర్ నిబద్ధతగల, అంకిత భావం గల ఆదర్శ ఉపాధ్యాయుడని అబ్దుల్ కలాం ఆనందంగా గుర్తుచేసుకున్నారు.

ఆ రోజు ఇంటికి రాగానే అబ్దుల్ కలాం ఒక నిర్ణయానికి వచ్చాడు. తనకే గనక అవకాశం లభిస్తే ఎగిరే విధానాలను అధ్యయనం చేయాలనుకున్నాడు. అదే ఆయన భవిష్యత్తును నిర్ణయించింది. కొన్ని సంవత్సరాల తరవాత, మెడ్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చేరినప్పుడు ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌ను అధ్యయనానికి ప్రధాన పాఠ్యాంశంగా తీసుకున్నాడు. అందుకే అంటారాయన-తనకు పదమూడేళ్ళ అయినప్పటికీ, ఐదవ తరగతి చదివేప్పుడు జరిగిన ఆ సంఘటన తన జీవితాన్నే మలుపు తిప్పిందని!

అది 1958వ సంవత్సరం. డా. అబ్దుల్ కలాం బెంగళూరులోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (డిఆర్‌డిఓ)లో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో పని చేస్తున్నారు. డా. కలాం 'హోవర్ క్రాఫ్టు' రూపొందిస్తున్నారు. దానికి 'డక్టెడ్ కాంట్రా రొటేటింగ్



ప్రొపెల్లర్స్' (చోదకాలు) కావాలి. ఆయనకు మామూలు ప్రొపెల్లర్ రూపొందించడం మాత్రమే తెలుసుగాని, హోవర్ క్రాఫ్ట్‌కు అవసరమైన 'డక్టెడ్ కాంట్రా రొటేటింగ్ ప్రొపెల్లర్స్' గురించి తెలియదు. బెంగళూరులోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్'లో పనిచేస్తున్న సుప్రసిద్ధ ఏరోనాటికల్ పరిశోధకుడు ప్రొఫెసర్ సతీష్ ధవన్‌ను సంప్రదించమని సలహా ఇచ్చారు.

అధికారుల అనుమతి పొంది, డా. కలాం ప్రొఫెసర్ ధవాన్ దగ్గరికి వెళ్ళి సమస్యను చెప్పారు. ఆరు వారాల పాటు ప్రతి శనివారం తన తరగతికి హాజరైతే, ఆ ప్రొపెల్లర్‌ను ఎలా రూపొందించాలో బోధించగలనని ప్రొఫెసర్ ధవాన్ చెప్పారు. తరగతులు ప్రారంభం కావడానికి ముందు చదవవలసిన పుస్తకాలు, రెఫరెన్స్ మెటీరియల్ ఇచ్చారు. ఒక షెడ్యూల్ రూపొందించారు. ప్రొఫెసర్ ధవన్, రోజూ పాఠం ప్రారంభించే ముందు కలాంను కొన్ని కీలకమైన ప్రశ్నలు అడిగి, ఆయనకు పాఠ్యాంశం గురించి ఎంతటి పరిజ్ఞానం ఉందో తెలుసుకునేవారు. ఆయనలా అత్యంత శ్రద్ధతో, ఒక పద్ధతి ప్రకారం ఒక విద్యార్థిని జ్ఞానసముపార్జనకు సమాయత్తపరచడం ఉత్తమ గురువుకే సాధ్యం అంటారు డా. అబ్దుల్ కలాం. ఆరు వారాలు గడిచేసరికి కాంట్రా-రొటేటింగ్ ప్రొపెల్లర్స్ గురించిన ప్రతి విషయాన్నీ డా.కలాం పూర్ణంగా నేర్చుకున్నారు. అంతే కాదు. ఉత్తరోత్తరా ప్రొఫెసర్ ధవన్ ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)కు ఛైర్మన్ అయ్యారు. రోహిణిని కక్ష్యలో ప్రవేశ పెట్టడానికి ఇండియన్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ ఎల్ వి)ను రూపొందించడంలో ఆయనతో కలిసి పనిచేయడం అపూర్వ అవకాశంగా, అదృష్టంగా భావించారు డా. అబ్దుల్ కలాం. అది ఆయనకు కలనిజమైన మహోన్నత తరుణం!

డా. అబ్దుల్ కలాం తన తండ్రి నుంచి నేర్చుకున్న నైతిక విలువలతో; శివసుబ్రహ్మణ్య అయ్యర్ లాంటి మరపురాని మంచి ఉపాధ్యాయులే విద్యార్థులకు ఆదర్శప్రాయులు కాగలరన్న విషయాన్నీ; ఉన్నత విద్యాబోధనలో ప్రొఫెసర్ సతీష్ ధవన్‌లా ఉత్తమ ప్రమాణాలను పాటించడం ద్వారా మాత్రమే, తమ అనుయాయులలో అసమాన ఆత్మవిశ్వాసం, తొణకని సంకల్పబలం పెంపొందించగలరన్న నిజాన్నీ ఎంతో కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు.



అందుకే అంటారాయన: ఉత్తమ ఉపాధ్యాయులు జీవితాలను వెలిగించే మణిదీపాలు! ఆ దీపాల నుంచి మరెన్నో దీపాలు వెలిగించబడతాయి!!

[2003 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రసారమైన ప్రసంగం ఆధారంగా]



తాజ్‌మహల్‌కు 350 సంవత్సరాలు


ఆపు నిక ప్రిపించంలోని ఏడు అద్భుతాలలో ఒకటిగా ప్రిసీద్ధిగాంచిన ఆగ్రాలోని తాజవు హిలవు 3 5 0 సింవత్సరాలకు పై ర్వం షాజహాన చక్రవర్తి నిర్మించాడు . దీని ఎత్తు 2 4 4 అడు గు లు . చాలా అను రూ ప్యంగా నిర్మించబడి మాడడంవల్ల, చూ పిరు లు భవనం అంత ఎత్తు ఉన్నట్లు ఊహించలేరు . ఢిల్లీలోని కుతు బ వీ నార్ తాజవు హిలకన్నా నాలు గు వం దల సింవత్స రాలకు పై ర్వం నిర్మించబడింది. కుతు బ వీ నార్ వు సెదు గోపిుతం ప్రిపించంలోనే చాలా ఎత ్తైన వీ నార్గా ప్రిసీద్ధిగాంచింది. అయి తే అది తాజవు హి ల ఎత్తు కన్నా నాలు గడు గు లు తక్కువ! తాజవు హిల నాలు గు వైపులా గోడలపైనా ఆరబిక్ లిపిలో ఒకే పిరివా ణంలో ఖు రాన సూ క్తులు లిఖించబడి ఉన్నాయి . వు ంతాజ సివూ ధి చుట్టూ మొదట బంగారంతో తయారుచేసిన తెర ఉండేది. అయితే, తరవాత చక్రవర్తి, దాని భద్రతను శంకించి, చలవరాళ్ళను పొదిగాడు . ఆయు న కువూ రు డు ఔరంగజేబు , సైనికదళాల పోషణ కోసం ఆ బంగారపు తెరను అమ్మేశాడు. ఇప్పుడు సమాధి చుట్టూ రకరకాల అందమైన ఆకుల పనితనంగల నిరాడంబరమైన తెర మాత్రమే ఉన్నది.



ప్రపంచ రికార్డు



భారత స్వాతంత్ర్య ఉద్యవు ంలో వు హాత్మాగాంధీ నాయు కత్వంలో జరిగిన దండియాత్ర చాలా ముఖ్యమైనది. మనదేశ చరిత్రలోనే కాకుండా ప్రిపించ చరిత్రలోనూ ఇదొక అపూర్వ సంఘటన. ఇరవై అయిదు రోజుల పాటు సాగిన ఈ ఉద్యవు ం ప్రిపించంలోనే జరిగిన అతిగొప్ప సిహాయ నిరాకరణోద్యవు ంగా పేరు గాంచింది. 1 9 3 0 వూ ర్చి 1 2 వు ంచి ఏప్రిల 5వ తేదీ వరకు గాంధీజీ 7 8 వు ంది అను చరు లతో శబర్మతి ఆశ్రవు ంవు ంచి దండి వరకు కాలినడకనే 3 8 8 కి.వీ . దూ రం నడిచారు .



రంగాచారి జోస్యం

రామాపురం అనే ఒక జమీందారీ గ్రామంలో, రంగాచారి అనే పేరుమోసిన జ్యోతిష్కుడుండేవాడు. తన దగ్గరకు వచ్చేవారి జాతకాలు పరిశీలించి, వారి భవిష్యత్తు చెప్పడమేగాక, జాతకం లేనివారికి, వారి జన్మనక్షత్రాన్ని బట్టి జాతక చక్రం తయారు చేసి జోస్యం చెప్పేవాడు. అంతేకాక, కొందరికి గ్రహశాంతులూ అవీ అవసరమంటూ శాంతి పూజలూ, హోమాలూ లాబురతో, వారివారి తాహతును బట్టి డబ్బు వసూలు చేసేవాడు.

రంగాచారి అదృష్టమో, కాకతాళీయమో గాని చాలా సందర్భాల్లో అతడి జోస్యం ఫలించేది. ఒక్కొక్కసారి ఫలించనివాళ్ళు, అతణ్ణి గట్టిగా ప్రశ్నించినప్పుడు, ఏవేవో కల్లబొల్లి మాటలతో సంతృప్తి పరచాలని చూసేవాడు.

రంగాచారి దూరపు చుట్టం పొరుగూరి గోవిందాచారి, ఒకసారి అతడికి అంగడి వీధిలో ఎదురుపడి, "రంగాచారీ! నువ్వు జ్యోతిశ్శాస్త్రంలో మహాపండితుడివనుకున్నాను. కిందటి సారి నీ దగ్గరకు వచ్చినప్పుడు, ఆర్నెల్లలో మా అమ్మాయికి నిక్షేపంలాంటి సంబంధం కుదురుతుందని చెప్పావు. ఏడాది గడిచినా ఒక్క మంచి సంబంధం కూడా రాలేదు సరికదా, వచ్చిన ఒకటి, రెండు నాసిరకం సంబంధాలు కూడా బెడిసికొట్టినయ్. పిల్లకి పెళ్ళీడు కూడా దాటిపోతున్నది. బంధువని కూడా చూడకుండా, నా దగ్గర డబ్బు మాత్రం బాగా గుంజావు. నువ్వేమన్న జ్యోతిష్కుడివయ్యా!" అంటూ నిలదీశాడు.

అందుకు రంగాచారి ధుమధుమలాడుతూ, "కాస్త మాటలు తూచివాడడం నేర్చుకో. అన్నేళ్ళ పాటు కాశీలో మహా పండితుల దగ్గర శిష్యరికం చేసి, జ్యోతిశ్శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించినవాణ్ణి. నా జోస్యాన్నే తప్పు పడతావా? నువ్వు నా వద్దకు తెచ్చిన జాతకమే తప్పుల తడక అయ్యుంటుంది," అన్నాడు.

జి.సి. జీవి



దానికి గోవిందాచారి, "మా అమ్మాయి జాతకం రాసింది, నువ్వే కదయ్యా! అది కూడా మరిచిపోయావా?" అన్నాడు వెటకారంగా.

కొద్ది క్షణాలు మౌనంగా ఉన్న రంగాచారి తేరుకుని, "అయితే, నువ్వో మీ అమ్మాయి జన్మనక్షత్రం తప్పుగా చెప్పివుంటావు. లేదా ఆమె పుట్టిన సమయం సరిగ్గా చెప్పివుండవు. జనన సమయంలో ఒక్క విఘడియ తేడా వచ్చినా, గ్రహాలు తారుమారయ్యే అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ నీబోటి పామరులకు అర్థంకావు. వెళ్ళు! వెళ్ళు!" అని గోవిందాచారిని దబాయించి పంపేశాడు.

ఇలా గోవిందాచారిలాగా ప్రశ్నించే ధైర్యం లేనికొందరు, "అంతా మనప్రారబ్ధం. ఒకర్ని అని ఏం లాభం!" అని మనసులోనే తిట్టుకుంటూ పోయేవారు.

జోస్యంచెబుతూ రంగాచారి చేస్తున్న మోసాల గురించి జమీందారుకు తన ఉద్యోగుల ద్వారా తెలుస్తూనేవున్నది. అయితే, ప్రజలందరికీ అతడు బూటకపుజ్యోతిష్కుడని తెలిసేలా చేయడం ఎలాగా అని ఆయన ఆలోచించసాగాడు.

అలాంటి సమయంలో రాజ ప్రతినిధి ఒకరు గ్రామాల వెంట పర్యటిస్తూ, రామాపురం వచ్చాడు. జమీందారు, ఆయనకు తగు విధంగా అతిథి మర్యాదలు చేసి, రంగాచారి గురించి చెప్పి, "ఈ బూటకపుజ్యోతిష్కుడివల్ల మా గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలవాళ్ళు కూడా మోసపోతున్నారు. ఇతగాడి నిజస్వరూపం అందరికీ ఎరుకపడేలా చేయడం ఎలాగో అర్థంకావడంలేదు," అన్నాడు.

ఇందుకు రాజప్రతినిధి కొంతసేపు మౌనంగా వుండి, తర్వాత జమీందారుకు ఇలాంటి కపట జ్యోతిష్కుల పీడ ఎలా వదిలించుకోవాలో చెప్పి, అప్పటికప్పుడే రాజధానికి తిరుగు ప్రయాణమయ్యాడు.

ఆ మర్నాటి అర్ధరాత్రి రంగాచారి ఇంట్లో దొంగలు పడి, ఇనప్పెట్టెలోని డబ్బు, నగానట్రా అంతా దోచుకుపోయారు.

తెల్లవారే సరికి ఈ వార్త గ్రామమంతా పాకిపోయింది. ప్రతి ఒక్కరూ అదేమాట. అందరికీ భూత భవిష్యత్ వర్తమానాలు జోస్యం చెప్పే రంగాచారికే ఇలా జరగడం చూసి కొందరు ముక్కుమీద వేలేసుకుంటే, మరికొందరు తిక్క కుదిరిందంటూ నవ్వుకున్నారు.


రంగాచారి తన ఇంట జరిగిన దొంగతనం గురించి, ఇరుగుపొరుగులకు చెప్పుకుని

గగ్గోలు పెడుతూ ంటే, జమీ ందార్ నుంచి రమ్మంటూ కబుర్ వచ్చింది. దొంగలు దొరికి పోయారేమో అన్న ఆశ కొద్దీ హడావుడిగా అతడు వెళ్ళే సరికి, జమీందారు దివాణంలో కొలు వుతీరివున్నాడు. అక్కడ చాలా వుంది గ్రామ పెద్దలు గుమి గూడి గుసగుసలాడు తున్నారు.

దీనవదనంతో వచ్చిన రంగాచారిని, జమీం దార్ ఒకసారి పిరీ౯గా చూసీ, "ఏం, రంగా చారీ! అందరికీ శకునం చెప్పే బల్లి కుడితి తొట్టెలో పడినసామెతగా–పరగణా అంతటికీ జోస్యం చెప్పే నీ ఇంట దొంగలు పడతారనే సంగతి ముందుగా గ్రహించలేకపోయావా?" అని అడిగాడు.

ఆ ప్రశ్నకు ఖంగు తిన్న రంగాచారి తమా యించుకుని, "అయ్యా! రాత్రి దొంగతనం జరుగుతుందని, నాకు ముందే తెలుసు. కానీ, జరిగేది జరగక మానదు గదా, అన్న వివేకంవున్నవాడిని గనక, నేను పెద్దగా పట్టించు కోలేదు," అన్నాడు.

అప్పుడు జమీందార్, అతడికేసి తీవ్రంగా చూస్తూ, "నువ్వు చెప్పిందే నిజమైతే, నువ్వు ఒకటికి రెండు నేరాలు చేసినట్టవుతుంది. మొదటిది, ఇంట దొంగలు పడే సంగతి ముందుగా తెలిసీ కూడా, ఆ విషయం దాచిపెట్టి, దొంగలు తప్పించుకు పోవడానికి న్యాపిరో౯ంగా సాయపడ్డావు. జరిగేది జరగక మానదని తెలిసీ కూడా ఇంత కాలం జోస్యాలచెప్పి అమాయక ప్రజల్ని నమ్మించి, కల్లబొల్లి కబుర్లు చెప్పి ధనార్జన చేయడం రెండో తప్పు. ఏమంటావు?" అని ప్రశ్నించాడు.



''ప్రభు మహంతవారు అన్నదాన్ని, నేను కాదనగలనా?'' అంటూ రంగాచారి తల వంచు కుని చేతు లు జోడించాడు.

ఇది చూ సి అక్కడ చేరినవాళ్ళందరూ గొల్లు మ ంటూ నవ్వారు.

జమీ ందారు చిన్నగా నవ్వి, "రంగాచారీ! నీ జోస్యం మా టకేంగాని - న మ్మావాలా అద ష్టవంతు డివి. నిన్న వచ్చాడే, ఆ రాజప్రతినిధి - యు వకుడు గా కాశీలో మ ంత్రశాస్త్రాలూ, గయూ ప్రయా గల్లో జ్యోతిశ్శాస్త్రం ఏ ణ్ణంగా అధ్యయ నం చేసినవాడు. అయి న నిన్న ఉద య ం ప్రయాణమై పోతూ, రాత్రికి గ్రామ ంలో ఒక ఇంట దొంగలు పడబోతు న్నారనీ, కాపిలావాళ్ళను తగు హెచ్చరికగా వుంచమనీ చెప్పిపోయాడు. ఆ కారణంగా కాపిలావాళ్ళు దొంగల కోసం మా టు వేశారు. అయి తే, అది గమ నించిన దొంగలు భయ ం కొద్దీ, నీ ఇంట దొంగిలించిన సొమ్ము మ్మో వీధిలో జారవిడిచి పారిపోయా రు!'' అన్నాడు.

''అంటే, నా డబ్బూ, నగలూ దొంగల బారిన పడలేదన్న మా ట. అంతా, ప్రభు మహావారి దయా భిక్ష!'' అన్నాడు రంగాచారి.

ఆ వెంటనే జమీ ందారు, అందరూ వినేలా పెద్దగొంతు తో, "అవన్నీ ఇప్పుడే ఎత్తుకుపో. ఈ రోజు ను ంచీ జ్యోతిష్కుడనని ఎక్కడా చెప్పుకోకు. ఉన్న డబ్బుతో వర్తకమో, ఇంత పొలం కొని ఏ వ్యవసాయమో చేసు కో. ఏమ ంటావు?'' అని అడిగాడు.

''తమ ఆజ్ఞను కాదనగలనా, ప్రభూ! ఈ క్షణం ను ంచీ నేను జ్యోతిష్యుణ్ణి కాదని తమ సమ క్షంలో ప్రమా ణం చేసి మ రీ ప్రజలం దరికీ మ నవి చేసు కుంటు న్నాను!'' అన్నాడు రంగాచారి.

తరవాత జమీ ందారు అక్కడి ప్రజలతో, ''భవిష్యత్తు పట్ల భయ ంకొద్దీ అమా య క ప్రజలు ఏర్పరు చు కునే మూ ఢవిశ్వాసాల ఆసరాతోనే రంగాచారిలాంటి కపట జ్యోతి ష్కు కల ఆట సాగు తోంది. మ నలో ఆ బల హీనత ఉన్నంతకాలం ఇలాంటి వారి బాధ తప్పదు. ఈ రోజు రంగాచారి పోతే, రేపో వేరొకరు పుట్టుకొస్తారు. ఇలాంటి వారిపీడ శాశ్వతంగా విరగడ కావాలంటే మొదట మ నం మూ ఢవిశ్వాసాల ను ంచి బయ ట పడాలి,'' అన్నాడు.



వార్తలలో బాలలు:

అమెరికా మారథాన్‌లో భారతీయుడి విజయం!



శాన ఫ్రాన్సిస్కో క్రోనికల మారథానలో పందొమ్మిదేళ్ళ లోపు గ్రూపులో కాలిఫోర్నియా, శానజోస్ హైస్కూల విద్యార్థి పద్దెనిమిదేళ్ళ గౌతమ్‌చారి నాలగవ స్థానంలో వచ్చాడు. ఈ పందెంలో 1,900 మందికి పైగా పాల్గొన్నారు. వీరిలో గౌతమ్ రెండవ అతిచిన్నవయస్కుడు. 30 గంటల 46 నిమిషాల 47 సెకనులలో గమ్యాన్ని చేరాడు.


అందరికన్నా అతి చిన్నవయస్కుడైన పన్నెండేళ్ళ కుర్రవాడు 2 గంటల తరవాత గౌతమ్ కన్నా 1,398 ప్లేసస వెనక వచ్చాడు.

గౌతమ్ తల్లిదండ్రులు హైదరాబాద నుంచి వెళ్ళి అమెరికాలో స్థిరపడ్డారు. గౌతమ్ పరుగు పందాలంటే చాలా ఆసక్తి కనబరచేవాడు. తొలిసారిగా మారథాన్‌లో పాల్గొన్నాక, "నా కెంతో తృప్తిగా ఉంది. అయితే నా 3:15 లోపల పూర్తి చేయాలన్నదే నా లక్ష్యం. ఇరవై మైళ్ళకు పైగా నాకు నేనుగా పరిగెత్తాలంటే మానసిక ఏకాగ్రత చాలా కష్టంగా ఉండేది. ప్రకృతి దృశ్యాలు ఆహ్లాద పరిచేవి. మరో రెండేళ్ళలో, తొలి జట్టుతో కలిసి పరిగెత్తగలను," అన్నాడు ఎంతో ఆత్మవిశ్వాసంతో.

అమెరికాలో ఉన్నప్పటికీ గౌతమ్ మాతృభాషను మరవక పోవడం చెప్పుకోతగ్గ విశేషం. ఇప్పుడు కూడా అతడు తెలుగు చందమామను క్రమం తప్పకుండా చదువుతాడు.

స్పెల్లింగ్ మేధావులు!

వాషింగ్టనలో గత జూన మాసంలో 77వ నేషనల 'స్పెల్లింగ్ బీ' పోటీ నిర్వహించారు. కొలరాడోలో 8వ తరగతి చదువుతున్న భారతీయ సంతతికి చెందిన అకిల్ బుద్ధిగ ద్వితీయ స్థానంలో వచ్చాడు. ఒకే ఒక పదం తగ్గడంతో అతడు ప్రథమ స్థానాన్ని పద్నాలుగేళ్ళ డేవిడ్ టిడ్‌మార్‌కు వదులుకోవలసి వచ్చింది. ప్రథమ బహుమతి 12,000 అమెరికన్ డాలర్లు.



2002లో జరిగిన ఇదే పోటీలో అకిల్ అన్నయ్య ప్రత్యూష ఛాంపియన్‌గా వచ్చాడు.




పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:



కృష్ణకుమార్‌కు రాంకుమార్ దారిలో తారసపడ్డాడు. ''మూడు రోజులు మీ ఇంట్లో దొంగతనం జరిగిందని విన్నాను. నిజమేనా?'' అని అడిగాడు కృష్ణకుమార్. ''అవును,'' అన్నాడు రాంకుమార్. ''అంటే, దొంగలు ఇనుప బీరువాను పగలగొట్టడం ఒక్కరోజు కూడా నీ చెవినిపడలేదా?'' అని అడిగాడు కృష్ణకుమార్. ''వాళ్ళు బీరువాను పగలగొట్టలేదు. నా దిండు కింద దాచిన తాళం చెవిని లాక్కుని వెళ్ళి, బీరువాను తెరిచారు,'' అన్నాడు రాంకుమార్.

''అంటే మూడు రోజులూ తాళం చెవిని ఒకేచోటి నుంచి తీసుకున్నారన్నమాట! చాలా విచిత్రంగా ఉందే,'' అన్నాడు కృష్ణకుమార్.

''కాదు కాదు. నేను తాళంచెవిని ఒకేచోట దాచలేదు,'' అన్నాడు రాంకుమార్.

''మరెక్కడ పెట్టావు?'' అని అడిగాడు కృష్ణకుమార్ ఆతృతగా.

''తాళం చెవిని ఒక చోటినుంచి మరొక చోటికి మారుస్తూవచ్చాను. అయితే,...''

రాంకుమార్ మాటను పూర్తిచేసి కథకు చక్కని ముగింపు రాసేముందు ఈ కింది విషయాలను గుర్తుంచుకోండి.

- ♦ అసలు రాంకుమార్ ఇచ్చిన వివరణ ఏమిటి?
- ♦ అతడు ఎందువల్ల దొంగలను పట్టుకోలేక పోయాడు?
- ♦ ఈ విషయంలో కృష్ణకుమార్, రాంకుమార్‌కు ఇచ్చిన సలహా ఏమిటి?

100-150 మాటలతో కథకు ముగింపు రాసి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్‌ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: సెప్టెంబర్ 30, 2004

పేరు ______________________ వయసు _______ పుట్టిన తేదీ __________

పాఠశాల ____________________________ తరగతి _______________

ఇంటి చిరునామా ____

____

________________________________ పిన్‌కోడ్ _______________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

చందమామ కబుర్లు

ఏనుగుకు సత్కారం!



నోబెల్ బహుమతి, బుకర్, పులిట్జర్ బహుమతులు, ఆస్కార్ పురస్కారాల గురించి మనకు తెలుసు. జ్ఞానపీఠ సత్కారం, పద్మభూషణ్, పద్మశ్రీ మొదలైన సత్కారాల గురించీ, ధైర్యసాహసాలకు ఇచ్చే అవార్డుల గురించీ విన్నాం. మరి ఏనుగుకు సత్కారం గురించి మీరెప్పుడైనా విన్నారా? కేరళ రాష్ట్రం గురువాయూర్‌లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో దాదాపు 70 ఏనుగులు ఉన్నాయి. వీటిలో ప్రధానమైనది పద్మనాభన్ అనే ఏనుగు.

పద్మనాభన అనే ఈ ఏనుగును ఇటీవల 'గజరత్న' అనే బిరుదంతో సత్కరించారు. ఆ ఏనుగు ఆలయానికి చేసిన 50 సంవత్సరాలసేవకు గుర్తింపుగా ఈ సత్కారం చేయబడింది. మొదట సమీపంలోని మమ్మియూర్ దేవాలయం నుంచి 60 ఏనుగుల బ్రహ్మాండమైన ఊరేగింపు ఆరంభమయింది. ఊరేగింపు శ్రీకృష్ణ మందిరాన్ని చేరుకోగానే 'పద్మనాభన' ఏనుగుకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.

కేరళ రాష్ట్రానికి చెందిన ఒక మంత్రి, ఏనుగు కుంభస్థలం మీది బంగారు పట్టం మీద బిరుద పతకాన్ని అమర్చారు. 1954 జనవరి 18వ తేదీ 'పద్మనాభన' ఆలయానికి కానుకగా సమర్పించబడింది. అప్పుడు ఆ ఏనుగు వయస్సు పద్నాలుగేళ్ళు. అతి త్వరలో అది తన సహజ గాంభీర్యంతో, ప్రవర్తనతో అందరి దృష్టినీ ఆకర్షించింది. నేలను తాకే విధంగా దానికి చాలా పొడవైన తొండం వుంది.

ఇతర దేవాలయాలలో జరిగే ఊరేగింపులలో పాల్గొనడానికి కూడా ఏనుగును తీసుకు వెళ్ళేవారు. ఇటీవల దీని గిరాకీ బాగా పెరిగింది. గురువాయూర్ ఆలయంలోని ఇతర ఏనుగులకు పలకనంతగా దీనికి చాలా పెద్ద మొత్తంతో అద్దె పలికింది. ఎంతో తెలుసా? 2,22,222 రూపాయలు!

కేరళ జానపద కథ

కరుణా హృదయుడు కొచ్చుణ్ణి!

షేర్‌వుడ్ అడవుల్లోని రాబిన్‌హుడ్ సాహస కృత్యాల గురించి మీకు తెలుసు. అవునా? వందలాది సంవత్సరాలకు పూర్వం ఇంగ్లాండులో జీవించిన రాబిన్‌హుడ్ ధనికులను దోచి పేదలకు పంచిపెట్టేవాడు. దాదాపు అదే పద్ధతిలో కేరళ ప్రాంతంలో కొచ్చుణ్ణి కొన్నేళ్ళ క్రితం ధనికులకు సింహస్వప్నంగా ఉండేవాడు. ముఖ్యంగా పేదలను దోచుకునే వారన్నా, వేధించే వారన్నా కొచ్చుణ్ణికి అసలు గిట్టదు. అతను ధనికుల నుంచి దొంగతనాలు చేసిన మాట వాస్తవమే. అయితే, అలా దొంగిలించిన దానిలో చిల్లిగవ్వ కూడా తన సొంతానికి ఉపయోగించుకోలేదు. అంతా పేదలకు ఇచ్చేసేవాడు. ఆ రోజుల్లో 'కాయంకుళం కొచ్చుణ్ణి' పేరు చెబితే చాలు, డబ్బున్న వారి గుండెలు దడదడలాడేవి. దక్షిణ కేరళలోని కాయంకుళం పరిసర ప్రాంతంలో అతను ఉండేవాడు.



అదే ప్రాంతంలో ఒక భూస్వామి ఉండేవాడు. అతను వ్యవసాయంతో పాటు వడ్డీ వ్యాపారం కూడా చేసేవాడు. నగలు తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీలకు అప్పులిచ్చేవాడు. వడ్డీ డబ్బులతో అచిరకాలంలోనే అతను గొప్ప ధనవంతుడయ్యాడు. అప్పు తీర్చే శక్తిలేక కొందరు తాకట్టు పెట్టిన నగలను విడిపించుకోలేక అలాగే వదిలేసేవారు. అలాంటి నగలు కూడా అతని సొంతమైపోయేవి.

ఇలా కూడబెట్టిన ధనంతో అతనొక ఇల్లు కట్టాడు. ఇల్లు అంటే మామూలు ఇల్లు కాదు. చిన్నకోటలాంటి భవంతి. ఇంటి గోడలు మరీ దృఢంగా ఉండేలా కట్టించాడు. ఇంటిమీద అంత డబ్బు ఎందుకు వెచ్చిస్తున్నావని మిత్రులు అడిగితే, ''కొచ్చుణ్ణి గురించి మీకు తెలియదా? ఆ దుర్మార్గుడు ఇంటికి కన్నం వేయడానికి ఎప్పుడు వస్తాడో ఎవరికి తెలుసు?


ప్రజలు తాకట్టు పేట్టిన నగలను కాపాడే బాధ్యత నాకున్నదికదా? అందుకే దృఢమైన గోడలు కట్టిస్తున్నాను. ఒక్కడు కాదు ; పది మంది కొచ్చణ్ణిలు వచ్చినా లోపలికి రాలేరు ,'' అనేవాడు గొప్పగా.

భూస్వామి చెప్పుకునే గొప్పలు ఆ నోటా ఈ నోటా పడి కొచ్చుణ్ణి చెవినపడ్డాయి. భూస్వామికి తగిన గుణపాఠం నేర్పడానికి సరైన సమయం కోసం ఎదురు చూడసాగాడు. ఒక రోజు కొచ్చుణ్ణి బాగా ఆలోచించి భూస్వామి దగ్గరికి వెళ్ళి కొంత డబ్బు అప్పు అడిగాడు. భూస్వామి మారు మాట్లాడకుండా అడిగినంత డబ్బు ఇచ్చేశాడు. కొచ్చుణ్ణి ఇక చేసేది లేక భూస్వామి ఇంటిని పరిశీలనగా చూసి తిరిగి వచ్చాడు.

కొన్నాళ్ళ తరవాత, కష్ణన నాయర్ అనే వ్యక్తి నగలు తాకట్టు పెట్టి, భూస్వామి దగ్గర వెయ్యి రూపాయలు అప్పు పుచ్చుకున్నాడు. ఇది కొచ్చుణ్ణికి తెలియవచ్చింది.

ఒకనాడు చీకటి పడుతూండగా, కొచ్చుణ్ణి భూస్వామి ఇంటిని సమీపించాడు. ఆ సమయంలో భూస్వామి శరీరానికి నూనె పట్టించుకుని స్నానం కోసం పేరట్లోవున్న చిన్న కొలను దగ్గరికి వెళుతున్నాడు. దానిని చూసిన కొచ్చుణ్ణి చకచకా ఇంటి గుమ్మం సమీపించి, ''ఇలా చూడు, కష్ణన నాయర్ అప్పు చెల్లించడానికి వచ్చాడు. డబ్బు తీసుకుని, పెట్టె సంచీలో వున్న అతని నగల్ని తెచ్చి ఇవ్వు,'' అన్నాడు భూస్వామి కంఠస్వరంతో భార్యను ఆజ్ఞాపిస్తున్నట్టు.

భూస్వామి భార్య ఇంటిలోనుంచి గుమ్మం లోకి వచ్చింది. అక్కడ నిలబడ్డ మనిషిని



చూసి, అతడు ఇచ్చిన డబ్బు సంచీని తీసుకుపోయి లోపల పెట్టి, పెట్టెసంచీలో ఉన్న నగలను తెచ్చి ఆ మనిషిచేతికిచ్చింది.

మనిషి వచ్చినదారినే హడావుడిగా వెళ్ళిపోయాడు.

ఇదంతా జరుగుతున్నప్పుడు భూస్వామి పేరటి కొలనులో హాయిగా స్నానం చేస్తున్నాడు. కాబట్టి అతనికి ఏమీ తెలియదు.

కొన్నాళ్ళు గడిచింది. గడువు ముగియవచ్చిందంతో, కష్ణన నాయర్, వడ్డీతో సహా అప్పు తిరిగి చెల్లించి నగలు తెచ్చుకోవడానికి భూస్వామి దగ్గరికి వెళ్ళాడు.

డబ్బులు తీసి జాగ్రత్తగా లెక్కపెట్టిన తరవాత భూస్వామి, ఇంటి లోపలికివెళ్ళి పెట్టె తెరిచి చూసి దిగ్భ్రాంతి చెందాడు. కృష్ణన్ నాయర్ నగలతో ఇచ్చిన పెట్టె సంచీ అక్కడ కనిపించలేదు !

భూస్వామి భార్యను పిలిచి సంచీని గురించి అడిగాడు.

"అప్పుడే మరిచి పోయారా? బావుంది. ఇంత మతిమరుపుతో వ్యాపారం చేసినట్టే. నిన్నగాక మొన్ననే కదా మీరు కృష్ణన్ నాయర్ డబ్బు తెచ్చాడు. డబ్బు తీసుకుని అతనికి నగలు ఇచ్చి పంపించు, అని చెప్పారు?" అన్నది భార్య.

"అలాగా మరి డబ్బు ఎక్కడ?" అని అడిగాడు భూస్వామి ఏమి జరిగిందో అంతుబట్టక.

"పెట్టెలోనే వుంది. ఎర్రబట్టలో మూటగా కట్టివుంది. నెమ్మదిగా చూడండి," అన్నది భార్య.

భూస్వామి ఎర్రమూటను విప్పి చూశాడు. అందులో డబ్బులేదు. ఎందుకూ పనికిరాని రాగి, సత్తు నాణాలు ఉన్నాయి.

భూస్వామి వెంటనే గ్రామంలోకి వచ్చాడు. కృష్ణన్ నాయర్‌కి జరిగిన సంగతి వివరించి క్షమాపణలు చెప్పుకున్నాడు. నగలు ఎంత



ఖరీదుదో అతని నుంచి తెలుసుకుని, ఆ మొత్తాన్ని చెల్లించాడు.

కృష్ణన్ నాయర్ దానిని పుచ్చుకుని తృప్తిగా వెళ్ళిపోయాడు.

జరిగిన మోసానికి, భూస్వామీ అతని భార్యా తెగబాధపడిపోయారు, పట్టరాని విచారంతో.

తమను ఇంతగా మోసగించినవాడు ఎవడైఉంటాడా, అని ఆలోచించారు.

"ఆ రోజు సాయంకాలం వచ్చిన వాడి ముఖం నీకు గుర్తుందా!" అని అడిగాడు భూస్వామి ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ.

"నాకెలా గుర్తుంటుంది? డబ్బు పుచ్చుకుని నగలు ఇవ్వమని నన్ను పురమాయించింది సాయంత్రం మీరు. వచ్చిన వాడే కృష్ణన్ నాయర్ అనుకున్నాను," అన్నది భార్య.

"ఆ రోజు వచ్చినవాడు కొచ్చుణ్ణి అయి ఉంటాడా? నా కంఠస్వరంతో మాట్లాడి, నా భార్యనే మోసగించినవాడు మరెన్ని ఘోరాలు చేస్తాడో ఏమో!" అనుకుంటూ భూస్వామి విచారంతో కుమిలిపోసాగాడు.

కొంతసేపటికి, "ఏమైంది? ఆలుమగలు విచారంతో తెగబాధపడిపోతున్నారు?" అంటూ కొచ్చుణ్ణి అక్కడికి వచ్చాడు.

భూస్వామి నోరు తెరవలేకపోయాడు. అతని భార్య జరిగిందంతా పూసగుచ్చినట్టు కొచ్చుణ్ణికి వివరించింది.

కొచ్చుణ్ణి చిన్నగా నవ్వుతూ, బట్టల్లో దాచిన పట్టు సంచీని తీసి భూస్వామి చేతికి ఇస్తూ, "నగలన్నీ ఉన్నాయో లేవో ఒకసారి చూసుకుని, కృష్ణన్ నాయర్‌కు కబురు చేసి రమ్మని, అతని నగలు అతనికి అప్పగించి, నీ డబ్బు నువ్వు తిరిగి పుచ్చుకో. ఏదో నీ కోటలోకి నేను

అదు గు పేట్టలేనని వ మ్వా ప్రగల్భాలు పిలి కావని విన్నాను. అందుకే ఈ చిట్కా ప్రయోగించాను," అన్నాదు.

భూ స్వావి చేతు లు జోడించి కొచ్చుణ్ణికి "వూ పణలు చెప్పుకున్నాదు. కొచ్చుణ్ణి అక్కడి వు ంచి వెళ్ళిపాయ్యా దు.

ఆ తరవాత భూ స్వావి-ఐదల వు ంచి అధిక వడ్డీలు గు ంజ కుండా, వేధించకుండా తన పిద్ధతు లను వూ ర్చుకున్నాదు. ఆ సింగతి తెలిసి సంతోషించిన కొచ్చుణ్ణి మరెప్పుడూ భూ స్వావి జోలికి పాలేదు. భూ స్వావి కూడా కొచ్చుణ్ణి పట్ల గౌరవవు ర్యాదలు చూపువాదు.

అదే ప్రాంతంలో క్రైస్తవుడైన ఒక ఎంతు కొబ్బరి వ్యాపారి ఉండేవాదు. అతనికి ఎంత ప్రియు త్నించినా వ్యాపారం కలిసిరాలేదు. తరచూ అందిన చోట అధిక వడ్డీలకు అప్పులు చేసువాదు. వీలైప్పుదు అప్పులు వడ్డీలతో సిహా తీర్చేవాదు. వీలు కానప్పుదు చేసిన అప్పులు తీర్చడానికి వేరొక చోట అప్పులు చేసువాదు. అయి నా వు ను వు ందు వ్యాపారం బాగా నడిచి, లాభాలు ఆర్జించి అప్పులు లేని బత్తు కు సాగించకపాతావూ అన్న గుపేడాశతో అతదు కాలం గడపిసాగాదు.

ఒక రోజు ఆ వ్యాపారి అలెప్పెకి వెళ్ళి సిరు కు అవ్మి తిరు గు పిడవలో ప్రయా ణ వు య్యా ్యదు.

వ్యాపారం లాభసాటిగా జరగలేదు. పిడవలో విచారంగా తలవంచు కుని కూర్చుని ఈ పిరి స్థితుల్లో ఎలా నెట్టుకు రావడమా అని తీవ్రంగా ఆలోచించ సాగాదు. సాయు ం కాలం బాగా పొద్దు పొయ్యు ంది. పిడవపెళుతోంది. ఉన్నట్టు ండి వేగంగా వచ్చే పిడవ తెడ్ల శబ్దం వినిపించింది. ఆ పిడవ దగ్గరికిరాగానే అందు లో వు ంచి ఒక మనిషి, వ్యాపారి వెళుతూన్న పడవలోకి దూకాదు. అతన్ని చూ డగానే వ్యాపారి భయు ంతో గడగడా వణకసాగాదు. అతదు కొచ్చుణ్ణి.

"ఎవరు వు వ్వు? ఎక్కడి వు ంచి వస్తున్నావు?" అని గద్దించి అడిగాదు కొచ్చుణ్ణి.

"కొబ్బరి వ్యాపారిని. అలెప్పె వు ంచి వస్తున్నాను," అన్నాదు వ్యాపారి భయు ం భయు ంగా.

"అలాగా! అలెప్పెలో వు ంచి లాభాలే సింపాయు ంచామా కదా? నీ దగ్గరు న్న దంతా వు ర్యాదగా ఇలా ఇవ్వు!" అని గద్దించాదు కొచ్చుణ్ణి.

"బాబూ, నేను నిర్భాగ్య వ్యాపారిని. నన్నేం చేయ్యు కు, నీకు పుణ్యవు ంటు ంది," అని వేదు కున్నాదు వ్యాపారి.

"నేను కొచ్చుణ్ణిని. నేను చెప్పింది చేయ్యు కపాతే, ఏం జరు గు తు ందో తెలు సు కదా?" అని హెచ్చరించాదు కొచ్చుణ్ణి.

వ్యాపారి వు రేం వూ ట్లాడకుండా, రొండిన దోపుకున్న దబ్బు దాచిన చిన్న గు డ్డసంచీ తీసి కొచ్చుణ్ణికి ఇచ్చాదు.

"అందు లో ఎంత ఉందేవు టి?" అని అడిగాదు కొచ్చుణ్ణి.



''రెండు వందలా యాభై రూపాయలు. వ్యాపారంలో మరీ నష్టమొచ్చింది,'' అన్నాడు వ్యాపారి ˊవి ంచవు నే ధోరణితో.

''సరే, ఇక నువ్వు వెళ్ళవచ్చు,'' అంటూ కొచ్చుణ్ణి మెరుపులా పక్కనున్న తన పడవలోకి దాటుకున్నాడు. ˊణాల్లో పడవ చీకట్లో కలిసి పోయింది.

వ్యాపారి గాఢంగా నిట్టూర్చి, బరువు మోసిన దొంగనుంచి ఎలాంటి హానీ లేకుండా తనను కాపాడినందుకు ప్రభువుకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ ప్రార్థించాడు.

ఇంటికి చేరి భార్యను చూడగానే కళ్ళనీళ్ళ పర్యంతమైపోయాడు.


''జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడేం చేయగలం? ఎక్కడికి వెళ్ళగలం. చేయగలిగిందల్లా ఒక్కటే. ఉన్న ఇల్లు అమ్ముకుని, వచ్చే డబ్బుతో కాలం గడుపుదాం,'' అన్నది భార్య ఓదార్పుగా.

వ్యాపారికి భార్య సూచన సరైనదిగానే తోచింది. ఇల్లు కొనగలవారి కోసం వెతకసాగాడు. కష్టాల్లో ఉన్నాడు. ఎటొచ్చీ అమ్మక తప్పదు అన్న సంగతి తెలిసిపోవడంవల్ల ఇంటికి మంచిధర ఇవ్వడానికి ఒక్కరూ ఇష్టపడలేదు. అంత చిన్నమొత్తానికి అమ్మినా తను వ్యాపారం కొనసాగించలేనన్న అనుమానం కొద్దీ వ్యాపారి ఇల్లు అమ్మడానికి వెనుకాడుతూ తటపటాయించసాగాడు.

ఒకనాటి సాయంకాలం కొచ్చుణ్ణి అతన్ని వెతుక్కుంటూ వచ్చాడు. వ్యాపారి అతన్ని చూడగానే లేచి నిలబడ్డాడు.

''భయపడకు. నిన్ను దోచుకోవడానికో, వేధించడానికో నేనిప్పుడు రాలేదు. నీ దగ్గరనుంచి దోచిన డబ్బు తిరిగి ఇవ్వడానికే వచ్చాను. నువ్వు డబ్బుగల వ్యాపారివి కావని ఆ రోజే పసిగట్టాను. ఆ తరవాత నిన్ను గురించి ఆరాతీస్తే బాధల్లో ఉన్నావని తెలిసింది. ఆ రోజు డబ్బుకు మరీ అవసరమొచ్చి, నువ్వు కష్టపడి సంపాయించిన కొద్ది మొత్తాన్ని దోచుకుపోయాను. నన్ను ˊవి ంచు. ఇదిగో నీ డబ్బు సంచీ. తీసుకో,'' అంటూ సంచీని వ్యాపారి చేతిలో పెట్టి, తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు కొచ్చుణ్ణి.

ఇది కలా? నిజమా అని తెలియనంతగా ఆశ్చర్యపోయాడు వ్యాపారి. సంచీ విప్పి చూశాడు. అందులో కొచ్చుణ్ణి ఎత్తుకుపోయిన తన డబ్బుకు నాలుగింతల ఎక్కువ డబ్బున్నది. ఈ మొత్తంతో వ్యాపారం కొనసాగించడమే కాదు; ఇది తనను ఊహించని పెద్ద పెట్టుబడి కూడా! వ్యాపారి ఆకాశంకేసి చేతులెత్తి, ''ప్రభూ! కొచ్చుణ్ణిని ఆశీర్వదించు. అతడు కరుణాహృదయుడు!'' అని వ్యసనంగా ప్రార్థించాడు.



లంచగొండి

ఒకానొక జవీ ందారు దగ్గర శ్రీకాంతు డనే దివాను మాండేవాడు . ఆయు నకింద పిన్నలూ అవీ వసూ లు చేసుందు కు కొందరు ఉద్యోగు లు ండేవారు . వాళ్ళల్లో శోభనాద్రి అనేవాడు పేద్ద లంచ గొండి అని దివాను కు తెలిసింది. ఆయు న, అతణ్ణి పిలిచి విచారించాడు . కాని, శోభనాద్రి తను నిర్దోషిననీ, గిట్టనివాళ్ళ తనపైనిందలు మోపుతు న్నారనీ సింజాయి షె ఇచ్చుకున్నాడు . అయి తే, దివాను కు వాస్తివవు వి టో తెలు సు ! ఆయు న, శోభనాద్రిని గట్టిగా హెచ్చరించి, చాలా దూర గ్రామానికి బదిలీ చేశాడు. అక్కడా శోభనాద్రి చిన్న చిన్న రైతుల నుంచీ, వ్యాపారుల ను ంచీ లంచాలు వసూ లు చేయు సాగాడు . ఆ పిరిస్థితిలో గ్రావు స్థు ల్లో ఒకడికి, తన తవు ్మడి పొలం పట్టా మంజూరు చేయించుకునే సమస్య ఎదురైంది.

అతడు, ఒకనాటి ఉదయం శోభనాద్రి కచేరీగదిలోకి వెళ్ళి, అక్కడ బల్ల మీద ఒక బంగారు నాణెంపెట్టాడు. తర్వాత, శోభనాద్రి కచేరీకి వస్తూ ండగా కలు సు కుని, తన తవు ్మడి సివు స్య చెప్పి, "వాడిప్పటివరకూ కచేరీలో కూర్చుని, అవసిరమైన పని మీద ఇంటికి వెళ్ళాడు," అన్నాడు . శోభనాద్రి కచేరీగదిలోకి పొతూ నే, బల్లవీ దవున్న బంగారు నాణాన్ని తీసీ జేబు లో వేసు కున్నాడు . ఆ తర్వాత వారం జరిగినా, పిట్టా వు ంజూరు జరగక పొవడంతో, గ్రావు స్థు డు , శోభనాద్రిని కలు సు కుని, "ఆ పిట్టా వు ంజూరు విషియు ం అట్లాగే మాడి పొయి ంది," అన్నాడు . దానికి శోభనాద్రి చిరు కోపంగా, "వీ తవు ్మడికి ఆ విషియు ం పిట్టినట్టేలేదు . వాడు కిందట వచ్చి పొయి నట్టే, తరచూ వచ్చి పొతూ ండాలిగదా!" అన్నాడు .

"వాడు దివాను దగ్గర కొలు వు లో చేరడం వల్ల రాలేదు . పిట్టా వు ంజూరు కు ఏంకావాలో, ఎంతకావాలో కను క్కోవు న్నాడు ," అన్నాడు గ్రావు స్థు డు .

ఆ వూ టతో గతు క్కువు న్న శోభనాద్రి, "వీ తవు ్మడి పిట్టా ఎప్పుడో సిద్ధవు యి ంది. తీసు కెళ్ళు," అంటూ అప్పటికప్పుడే పత్రాలను తీసి ఇచ్చాడు.



విదేశ పూర్వగాథలు (రష్యా)

గుణపాఠం నేర్చుకున్న మతబోధకుడు!

మత సంబంధమైన విషయాలను కూలంకషంగా అభ్యసించిన ఒకానొక పండితుడు తన మత ఔన్నత్యాన్ని ప్రజలకు వివరించడంలో అమితోత్సాహం కనబరచేవాడు. దేశదేశాలు పర్యటించి ప్రార్థనలు ఎలా చేయాలో ప్రజలకు బోధించడంలో అమితానందం చెందేవాడు.

మతబోధకుడి బోధనావిధానం, ఆ దేశాన్నేలే రాజుకు ఎంతగానో నచ్చింది. రాజుకూడా బోధకుడి మతానికే చెందినవాడు. ఆయన బోధకుడు దూర దేశాలకు వెళ్ళడానికి వీలుగా ఉండేందుకు ఒక ఓడను ఏర్పాటు చేశాడు. రాజు తన పట్ల చూపిస్తూన్న అపూర్వ ఆదరాభిమానాలకు బోధకుడు ఎంతో సంతోషించాడు.

ఓడలో ఒకసారి ఆయన దూర ప్రాంతాలకు వెళ్ళి తిరిగి వస్తూండగా మార్గమధ్యంలో ఒక చిన్న దీవి కనిపించింది. దానిని చూడగానే ఓడను నడిపేవాళ్ళ నాయకుడు, "మహాత్మా ఈ దీవిలో ముగ్గురే ముగ్గురు సన్యాసులు ఉన్నారు. ఇంతకు ముందు ఇదే మార్గంలో వస్తూ మంచినీళ్ళ కోసం ఆ దీవిలోకి వెళ్ళినప్పుడు రెండు మూడు సార్లు వాళ్ళను చూశాను. అపరిచితులతో మాట్లాడరు. మౌనంగా కూర్చుని ఏవో ప్రార్థనలు చేస్తూ ఉంటారు," అన్నాడు.

"అలాగా! అయితే మనం వెంటనే వెళ్ళి వారికి సాయపడాలి. నన్ను అక్కడికి తీసుకు వెళతావా?" అని అడిగాడు బోధకుడు ఉత్సాహంగా.

"మహాభాగ్యంగా భావిస్తున్నాను, మహాత్మా" అంటూ నావికుడు ఓడను దీవికేసి నడిపించాడు.

ఓడ దీవిని సమీపించింది. అరకొర బట్టలతో ముగ్గురు సన్యాసులు ఓడకేసి వింతగా చూడడం బోధకుడు గమనించాడు. వారి తెల్లటి పొడవాటి గడ్డాలు గాలికి కదలాడుతున్నాయి.

బోధకుడికి వారి పట్ల కనికరం కలిగింది. 'దేముడు వారిపట్ల కరుణ చూపిస్తున్నాడు. అందుకే వారికి సరైన ప్రార్థనా విధానం బోధించడానికి ఇవాళ ఇక్కడికి రాగలిగాను,' అనుకుంటూ ముందుకు నడిచాడు.



తనకేసి నిర్లిప్తంగా చూస్తూ నిశ్చలంగా నిలబడ్డ ముగ్గురు సన్యాసులను సమీపించి, "మిత్రులారా, బాగున్నారు కదా! దేముడు మీ పట్ల కరుణ చూపిస్తున్నాడు," అన్నాడు బోధకుడు చిరునవ్వు నవ్వుతూ.

బోధకుడి మాటలు అర్థం కానట్టు ఒకరినొకరు చూసుకున్నారు ముగ్గురూ. బోధకుడు

మళ్ళీ ఒకసారి అదే మాట అన్నారు. అప్పుడు ఆ ముగ్గురిలో ఒకడు, "దేముడు కరుణ లేకుండా ఎలా మాడగలడో మాకు తెలియడం లేదు," అన్నాడు.

ఆ మాటతో గమ్ముక్కున్న బోధకుడు మరుక్షణమే తేరుకున్నాడు. వారికి ఎలాగైనా ప్రార్థనా విధానాన్ని, పవిత్ర ప్రార్థనా వాక్యాలనూ బోధించాలనుకున్నాడు. "మిత్రులారా! మీరు ప్రార్థన చేస్తారని నాకు అర్థమవుతుంది. ఎలాంటి విధానాన్ని అనుసరిస్తున్నారు?" అని అడిగాడు.

మళ్ళీ ఒకరినొకరు వాళ్ళు విచిత్రంగా చూసుకున్నారు. వాళ్ళు ఎలాంటి ప్రత్యేక విధానాన్నీ అనుసరించడం లేదు. బోధకుడు రకరకాలుగా ప్రశ్నించి వాళ్ళనుంచి అసలు విషయం రాబట్టాడు. వాళ్ళు, "దేముడా, నమ్మాన్నామా మేమున్నాము," అని మళ్ళీ మళ్ళీ అంటారు.

"అంతేనా!" అంటూ బిగ్గరగా నవ్విన బోధకుడు, "మిత్రులారా, శాంతినీ, శక్తినీ ప్రసాదించే ఉత్తమ ప్రార్థనా విధానాన్ని మీకు నేను బోధిస్తాను," అన్నాడు.

సన్యాసులు మరేమీ మాట్లాడలేదు. బోధకుడి నుంచి మంచి విషయాలు నేర్చుకోవడానికి వాళ్ళకు ఎలాంటి అభ్యంతరమూ లేదు.

బోధకుడు ధ్యానానికి ఎటు తిరిగి ఎలాంటి భంగిమలో కూర్చోవాలి? ప్రార్థనా సమయంలో పవిత్ర గ్రంథాలనుంచి ఏ ఏ శబ్దాలను ఎలా ఎలా చెప్పాలి? మొదలైన విషయాలను గంటసేపు వివరించాడు. ఆ తరవాత ఒక గొప్ప పని చేశానన్న తృప్తితో ఓడలోకి వచ్చి ప్రయాణాన్ని కొనసాగించాడు.

"ప్రార్థన సముద్ర ప్రయాణం లాంటిది. సరైన మార్గం తెలియాలి. లేకుంటే పయనం కొనసాగించినా ఎప్పటికీ గమ్యస్థానం చేరుకోలేము!" అన్నాడు నావికుడితో.



"అవును, మహాత్మా! తమరే గనక దయ చూపకుండా ఉన్నట్లయితే, పాపం ఆ సన్యాసులు, తమ శేషజీవితాలను వృథా ప్రయాసలతో నిష్ప్రయోజనంగా గడిపి ఉండేవారు!" అన్నాడు నావికుడు, అలాంటి గొప్ప బోధకుడి సాన్నిహిత్యం లభించినందుకు ఎంతో పొంగిపోతూ. అంతగొప్ప బోధకుణ్ణి, దీవిలోకి తీసుకువెళ్ళి, మామూలైన సన్యాసులకు ఆధ్యాత్మిక ప్రయోజనం కలిగించినందుకు అతనిలో కొంత గర్వం కూడా తలెత్తింది.

ఓడ కొంత దూరం ముందుకు వెళ్ళింది. మరికొంత సేపటికి సూర్యాస్తమయమై క్రమంగా చీకటి కమ్ముకోసాగింది. అర్ధరాత్రి సమయంలో దట్టంగా మబ్బులు కమ్ముకుంటూ నాలుగో జాము కల్లా తుఫాను గాలులు వీచసాగాయి. ఉరుములు మెరుపులతో వర్షం; కొండల్లా అలలు ఎగిసి పడడంతో, ఓడ అటూ ఇటూ ఓలలాడుతూ, ఓడలోని వారిని భయభ్రాంతుల్ని చేసింది. నావికుడూ, సిబ్బందీ విచారవదనులయ్యారు. నావికుడు బోధకుడితో,



“మహాత్మా, మీ దైవ ప్రార్థనలే మనల్ని ఇప్పుడు ఈ ఘోర ప్రమాదం నుంచి రక్షించాలి,” అన్నారు దీనంగా.

బోధకుడికి దిక్కుతోచలేదు. ఇది తన శక్తికి మించిన పని అని అతడికి మాత్రమే తెలుసు. అయినా నౌకా సిబ్బందిలో ఆత్మవిశ్వాసం కలిగించడానికి ఏదో ఒకటి చేసితీరాలి. అతడు వానకూ, ఉరుములకూ భయపడకుండా ప్రార్థన చేయడానికి ప్రయత్నిస్తూ ఓడ పైభాగానికి చేరాడు. హఠాత్తుగా తూరుపు దిశలో తుఫాను ఆగినట్టు అతడు గమనించాడు. అటు కేసి పరిశీలనగా చూశాడు. మేఘాలు విడిపోతున్నాయి. నీళ్ళ మీద మూడు చిన్న ఆకారాలు ఓడకేసి వస్తున్నాయి. అవి దగ్గరికి వస్తున్న కొద్దీ పెద్దవిగా కనిపించసాగాయి. వర్షం పూర్తిగా ఆగిపోయింది. గాలిమెల్లగా వీచసాగింది. ఆ వస్తున్న ఆకారాలు మనుషులని గ్రహించి బోధకుడు ఆశ్చర్యపోయాడు. అతడు దీవిలో చూసిన ముగ్గురు సన్యాసులు! అరుణోదయ కాంతిలో, అలల మీద ఉరుకులతో పరుగులతో వాళ్ళు రావడం చూసి బోధకుడు దిగ్భ్రాంతి చెందాడు. వారినుంచి వెలువడిన ప్రకాశమే తుఫాను మేఘాలను విడిపోయేలా చేసి, తుఫాను గాడ్పులను శాంతింపచేసింది!

వారు ఓడను సమీపించి బోధకుణ్ణి చూడగానే, “అయ్యా, తమరు బోధించిన ప్రార్థనా విధానం మరిచిపోయాం. మళ్ళీ ఒకసారి నేర్పుతారా?” అని అడిగారు నీళ్ళపై నిలబడి. తాము నీళ్ళపై నిలబడడం ఒక అద్భుతమైన విషయం అన్న సత్యం కూడా వారికి గుర్తు లేదు.

బోధకుడు ఓడపై మోకరిల్లి, “దేవుడి బిడ్డలారా! మీకు బోధించడానికి ప్రయత్నించిన నా దుందుడుకుతనాన్ని క్షమించండి. మరువరాని గుణపాఠం నేర్చుకున్నాను. నన్ను క్షమించండి! నన్ను క్షమించండి!” అన్నాడు వణుకుతూన్న కంఠస్వరంతో.

“కృతజ్ఞతలు!” అంటూ సన్యాసులు వెనుదిరిగి నీళ్ళమీద వచ్చిన వేగంతోనే వెళ్ళిపోయారు. బోధకుడు ఓడ పైభాగాన సాష్టాంగ దండ ప్రమాణం చేస్తూ కన్నీరు మున్నీరుగా విలపించాడు. అసలు జరిగిందేమిటో ఎరుగని నావికుడు ఓడ పైభాగానికి వచ్చి, “మహా అద్భుతం చేసి చూపారు మహాత్మా,” అన్నాడు బోధకుడితో ఆనందంగా.

ఆ మాటకు బోధకుడి కళ్ళవెంట మరిన్ని కన్నీళ్ళు పెల్లుబికాయి. తాము చేస్తున్న దేమిటో తెలియకుండానే ఇన్ని అద్భుతాలను చేసిందెవరో అతడికి మాత్రమే తెలుసు. దేవుడిలోనే ఉంటూన్న మహానుభావులని గ్రహించక, వారికే తన మిడిమిడి జ్ఞానంతో దేవుణ్ణి చేరడానికి సరైన మార్గం ఏమిటో చూపడానికి ప్రయత్నించాడు!

– ఎం.డి



విష్ణు కథ

దశరథవు హారాజు పుత్రకావ్రే ష్టియూ గం చేసీ, అగ్నిదేవుడిచ్చిన పాయు సిపాత్ర అందు కుని, ఆనందపారవశ్యంతో కౌసిల్యకు, కైకేయికి ఆ పాయు సాన్ని పించి ఇచ్చాడు.

అతినికి కౌసల్య, సుమిత్ర, కైకేయి - వు గ్గరు రాణు లు.

కౌసిల్యాదేవి, పు వు త్రకుగావు తనకిచ్చిన దాంట్లోంచి కొంత పాయు సాన్ని వేరొక పాత్రలోక తీసింది. అలాగే కైకేయి కూడా ఆ పాత్రలో తనకిచ్చిన పాయు సిం వ్ర ంచి తీసీ కొంతవేసింది.

చైత్రశ్రు క్ల నవవు నాడు కౌసిల్యకు విష్ణువూ రావు డు గా నీలవే ఘం ఛాయు గల శరీర కాంతితో పుట్టాడు.


తర్వాత కైకేయికి శంఖపద్మాల అంశతో వు త్యపుతెల్లు పుగాల భరతు డు పుట్టాడు.

శేషు ని అంశతో నిగనిగలాడే బంగారు వన్నెగల లక్ష్మణు డూ, చక్ర గదల అంశతో పిగడపుబ్రజీరతో శత్రు ఘ్నుడూ, పు వు త్రకు పుట్టారు.

చైత్రశుక్లనవమి రామనవమిగా పేరొంది కోసిల రాజ్యవు ంతటా ఆనందోత్సవాలు జరుగుతూండగా మూడో చైత్రం వచ్చింది. అయో ధ్యానగరంలో చక్రవర్తి పేద్దకువూ రు డి పుట్టినరోజు వేడు కలు, దానధర్మాలు ఘనంగా జరిగాయి.

చైత్రపౌర్ణమినాడు రాజసౌధం వు ద విరి సిన వెన్నెట్లో నలు గు రు చిరంజీవులతో, వు గ్గరు రాణు లతో దశరథు డూ, వు ంత్రి పు వు ంత్రు డూ, రావు ణ్ణి ఎత్తుకొని తిప్పి ఆడించే రాజబంధు వై, అంతరంగికుడూ అయి న భద్రు డూ చిత్రాన్నాలతో విందు చేసు కున్నారు.

కౌసిల్య రావు ణ్ణి ఎత్తుకొని చంద్రు ణ్ణి చూ పి ఆడిస్తూంటే రావు డు చందవూ వు



కావాలని ఒకటేవూ రాం పేట్టాడు. ఎవరు ఎన్ని విధాల బు జ్జగించినా ఏదు పిూఅసిలు వూ న లేదు.

అప్పిుడు సి వు ంత్రు డు ఒక అద్దాన్ని తెప్పించి రావు డి వు ందు ంచి, అందు లో చంద్రబింబాన్ని చూ పించాడు. రావు డు సింతోషింతో తననూ, చంద్రు ణ్ణి అద్దంలో చూ సి కుంటూ, 'రావు చంద్రు డు' అని వు ధ్న వు ధ్నగా అంటూ చిరు చేతు లతో చప్పిట్లు కొట్టాడు. అది మొదలు రావు చంద్రు డు అనిపించు కున్నాడు.

తర్వాత భద్రు డు రావు డిని ఎత్తు కొని అద్దంలోకి చూ పిస్తూ, ''వు రి ఇప్పిుడో?'' అన్నాడు.

రావు డు, ''రావు భద్రు డు!'' అన్నాడు. ఆ విధంగా రావు భద్రు డు అని కూడా అని పించు కున్నాడు.

పిేవు్మట లక్ష్మణ భరత శత్రు ఘ్నులు రావు డి పిక్కల చేరి అద్దంలో కనిపించారు. పైన నిండు చంద్రబింబం గొడు గు లాగ కని పించింది. అందరికీ ఆ ద శ్యం రావు పిట్టాభి షకాన్ని స్ఫురింపిజేసింది. దశరథు డి ఆనం దానికి వే రలేదు. వు గ్న రవు్మలూ వు రిసి పోయూ రు.

రాకువూ రు లు పేరు గు తు న్నారు.


లక్ష్మణు డు ఎల్లప్పుడూ రాముడి వెన్నంటి వుండేవాడు. ఆ వెనుక, భరత శత్రుఘ్ను లిద్దరూ జంటగా మాటూ ఆడు కుంటూ ఒకే ప్రాణంగా మాడేవారు.

అన్న, తమ్ములు నలుగురైనా అంతా ఒకే పిరిపి ర్ణరూ పింగా కనిపిస్తూండేవారు.

రాకువూ రు లు కులగు రువైన వసిష్ఠ వు హిర్షి దగ్గిర విద్యావంతు లైనారు.

రావు డు వంయు సి కి పిన్న అయ్లు నా పెద్ద చదు మాతే చదివాడు; సర్వశాస్త్రాలూ, వేద వేదాంగాలూ, ధర్మసూక్ష్మాలు, యోగ రహ స్యాలూ తెలు సి కున్నాడు.

వసిష్మి డు, ''రావు చంద్రా! వీ వంశకర్త పిూ ర్యు డు, సీమూలవి రావు డివి! ఇ్వాకకుల తిలకానివి! నీ వు త్తాత రఘు వు హారాజూ గొప్పి కీర్తిగాంచిన వాడు. నీమాలఘు వంశ సి ధాంబు ధి చంద్రు డివి! రఘు రావు డివి!'' అనిచెబ్కొంటూ రావు ణ్ణి ఆశీర్వ దించాడు–అని సూతుడు చెప్పగా, నైమి శారణ్య వు నుు లు, ''పిూ త వు నీంద్రా! పిూ ర్యవంశ రాజుల చరిత్రలను విపిూలంగా వినగోరు తు న్నావు!'' అని కోరారు. పిూ తు డు చెప్పసాగాడు:



వు హాకల్పారంభంతో వివస్వంతు ఢు అనే పేరున ప్రకాశించిన సూర్యుడికి కుమారుడైన వైవస్వతుడు వు న్ర మాఅయ్యా ్యఢ్ర .

వైవస్వతమనువుకి ఇ్వాకుఢ్ర మొదలైన వార్ర పిదివు ంది కువూ ళ్ళ.

వారందర్రూ గొప్ప రాజులై ధరణిని ఏలార్ర . వారి సింతతి బాగా పేరిగింది. ఆ విధంగా సూ ర్యవంశం శాఖోపిశాఖలై విస్తిరించింది.

ఇ్వాకుడి సంతతివారైన ఇ్వాకుల్లో దిలీపిఢ్రు , రఘు వగొ ప్ప ధర్మపిర్ర లైన చక్రపర్త్త లు గాబర్ర పోందార్ర .

దిలీపివు హారాజు సింతాన ప్రాప్తికోసిం కులగురువైన వసిష్ఠుని ఆదేశానుసారంగా కావు ధేన్ర మాఅంశ అయ్ని న నందినీ ధేన్ర మఢ్రు భక్తిశ్రద్ధలతో అర్చిస్తూ, అడవుల్లో మే పిూ తూ ండగా, ఆమాఒక గృహిలోకి వెళ్ళింది. ఆ గృ హిలో ఒక భయంకరమైన సింహం ఆమఢ్రు పిట్టుకొంది. దిలీపిఢ్రు సీంహాన్ని చంపిడానికి ధను స్సుకు బాణం సింధించబోతే, అతని చేయ్యి స్తింభించి అలాగే ఉండిపోయ్ని ంది.

అప్పుఢ్రు సీంహిం అతనితో, "ఓ రాజా! ఆమాకాకు లభించిన ఆహారం! నన్ను చంపి బోవటం అధర్మం కను కనే, నీ చేయ్యి అలా మూడిపోయ్ని ంది!" అన్నది.

అది విన్న దిలీపిఢ్రు , "నన్ను ఆహారంగా తీసు కొని ఆమఢ్రు విడిచిపెఢ్రు," అని ప్రార్థిం చాఢ్రు . సీంహిం అదృశ్యమైంది.

నందినీ ధేన్ర మాఅతని భక్తికి సింతసీంచి, ఆ దృశ్యమంతా తాను కల్పించినదే అని చెప్పి సింతానప్రాప్తి కలిగేలా దిలీపిఢికి వరవు చ్చి అను గ్రోహించింది.

దిలీపిఢి కువూ ర్ర డే రఘు వు హారాజు. రఘు మగొప్పిదానపిర్ర ఢు గా కీర్తిగాంచాఢ్రు . అతిథిగా వచ్చిన తపిస్వీ వు నోవాంఛితాన్ని గ్రోహించి, రఘు మాతన రాణిని తపిస్వీ ఆశ్ర వూ నికి తీసుకెళ్ళి దిగబెట్టి వచ్చాఢ్రు . తపిస్వీ తన తప్పు తెలు సు కొని పిశ్చాత్తాపిం పోంది, ఆమెకు సిగౌరవంగా మ్రొక్కి రాజమంది రానికి పింపీంచాఢ్రు .

దానవు చ్చినదాన్ని తిరిగి పిరిగ్రోహించ డానికి రఘు మాసివు మ్మతించలేఢ్రు . రాణి తన్ను నరికి చంపివు ని భర్తను వేఢ్రు కొన్నది.

రఘు మాఒ త్తిన కత్తి ఆవు వు డ వీ ద పై లరాశిగా పిడింది.

రాజదంపితు ల వీ ద దేవతలు పై లవాన కురిపీంచార్ర .

రఘు వు హారాజు తనది అంటూ ఏదీ వు గ ల్చకోకుండా సింపిదనంతనూ దానం



అజుడు ఇందు వు తితో వు చ్చటగా ఉద్యాన వనంలో విహరిస్తుండగా, ఆకాశ వూ ర్గాన దేవలోకమిుఋష్పివూ ల జారి గాలితో ఎగిరి వచ్చి ఇందుమతి మెడలో పడింది. వెంటనే ఆమె మరణించింది.

అజుడు ప్రీయ సతి వియో గానికి పరి తపిస్తుండగా, నారదు డు వచ్చి అతణ్ణి ఓదార్చి ఇందుమతి పూర్వవృత్తాంతాన్ని చెప్పాడు:

హరిణి అనే దివ్యాంగన, త ణబిందు డు చేస్తున్న తపస్సు భంగమిఋచ్చడానికి ఇంద్రు డు పంపగా బు షిశాపంవల్ల వు నిషిగా మిట్టింది. శాపవిమోచనం కూడా ఋషి చెప్పాడు.

సుర పుష్పమాల పడడంతో ఆమెకు తాను స్వ రకాంతను అనే స్ఫురణ కలిగి వూ నవ శరీరాన్ని విడిచి, దేవలోకానికి వెళ్ళిపోయింది.

చేసీనా చాలకపోగా, కుబేరు డి దగ్గరి ధన రాసులు తేవడానికి వెళ్ళాడు.

వు ప లు రఘు మాఅలకానగరాన్ని చేర కుండా, యు ద్ధ వూ యు లన్నీ అతనిపై ప్రయో గించి విఫలు లయ్యా ర్రు. కుబేరు డు రఘు వు హారాజును సాదరంగా అనేక సంపదల నిచ్చి పంపాడు.

రఘు మాఅ ధనాన్నంతనూ అర్థించేవార్రు వు గలకుండా పంచాడు.

రఘు మాకువూ రు డు అజుడు. అజ వు హా రాజు గొప్ప శూ రు డు.

స్వయు ంవరులో అజుణ్ణి భోజరాజ మిత్రిక ఇందు వు తి వరించింది. అజుడు ఇందు వు తితో బయు లు దేరు తు ండగా స్వయు ంవ రానికి వచ్చిన రాజులందరూ ఒక్కువ్మడిగా విరు చు కుపడ్డారు. అజుడు వారినందర్నీ ఎదుర్కొని యుద్ధం చేసి గెల్చాడు.

అజుని కువూ రు డు దశరథు డు. ఇ్వాకు వంశీయు లైన రాజులు దేవతలకు, రాక్షసు లకు జరిగే యు ద్ధాల్లో దేవతలకు సహా యంగా వెళ్ళేవారు. అలాగే దశరథుడు కూడా ఇంద్రు డికి సహాయు ంగా శంబరాసు రు డి మీదకు వెళ్ళాడు. దశరథుడితో కైకేయి కూడా రణరంగానికి వెళ్ళింది. ఆ యు ద్ధంలో రథచక్రం ఊడిపడకుండా కైకేయి కాపాడింది. దశరథుడు సంతోషించి రెండు వరాలు కోరు కోవు న్నాడు. తనకు కావలసినప్పుడు ఆ రెండు వరాలు కోరు కుంటాననీ, అప్పుడు ఇవ్వమనీ కైకేయి చెప్పింది.

దశరథు డు ఒకనాటి చీకటి రాత్రి, పంట పొలాలు పాడు చేసు ఏను గు లను వేటాడ్డానికి వెళ్ళాడు. ఆ చీకటిలో కవు ండలు మతో నీరు వు ంచు కొంటు న్న శబ్దాన్ని ఏను గు నీరు

వెళ్ళుతున్నదని భావించి ముని బాలకుణ్ణి బాణంతో చంపాడు. ఆ బాలుడు పెట్టిన కేకతో నిజం తెలుసుకొని దశరథుడు నీరు తీసుకెళ్ళి, అంధులైన బాలుడి తలిదండ్రుల దప్పిక తీర్చాక జరిగింది చెప్పాడు.

ఆ ముని దంపతులు పుత్రశోకంతో, "నువ్వు, మాలాగే కుమారుణ్ణి తలుచుకొంటూనే ప్రాణాలు విడిచెదవు గాక!" అని దశరథుణ్ణి శపించి ప్రాణాలు విడిచారు.

సూర్యవంశపురాజుల్లో శరణాగత రక్షణకు శిబిచక్రవర్తి కీర్తిగాంచాడు. శిబిని పరీక్షించడానికి ఇంద్రుడు పావురంగానూ, అగ్ని డేగగానూ వెంట తరుముతూ వచ్చారు. పావురం శిబి తొడమీద వాలింది. పావురం బరువు మాంసాన్ని తన శరీరం నుంచి తీసుకోమని శిబి డేగకు చెప్పాడు.

శిబి తన శరీరాన్ని ఎంత కోసి త్రాసులో వేసినా పావురంతో సరితూగలేదు. అప్పుడు శిబి తన్ను పూర్తిగా తీసుకోమని త్రాసు సిబ్బెలో కూర్చున్నాడు.

ఇంద్రుడూ, అగ్నీ నిజరూపాలతో కనిపించి శిబికి అనేక వరాలిచ్చి మెచ్చుకొన్నారు.

వసిష్ఠుడితో పోటీపడి గొప్ప తపోబలంతో, వసిష్ఠుడితో సమానంగా బ్రహ్మర్షిగా గుర్తింపు పొందిన విశ్వామిత్రుడు కూడా సూర్యవంశపు రాజే!

సూర్యవంశజుడు, ఇక్ష్వాకులకు చెందినవాడే అయిన అంబరీషుడు రాజర్షి. పరమ విష్ణుభక్తుడైన రాజు. అంబరీషుడికి లక్ష్మి తన అంశతో కుమార్తెగా పుట్టింది. ఆమె పేరు శ్రీమతి. ఆమె చిన్నతనం నుంచే విష్ణువును తన భర్తగా భావించి ఆరాధిస్తూ వచ్చింది.



శ్రీమతి సౌందర్యం ముల్లోకాల్లో చెప్పుకోబడింది.

నారదుడు తాను మాయాతీతుడననే అహంతో పర్వతుడనే మహామునితో ప్రగల్భాలు పలికాడు. పర్వతుడు కూడా నారదుడితో కలిసి త్రిలోక సంచారం చేస్తుండేవాడు.

నారదుడు, పర్వతుడు కలిసి అంబరీషుడి దగ్గరకు వెళ్ళారు. అంబరీషుడు వారిని భక్తితో పూజించి, కుమార్తె శ్రీమతి చేత మునులిద్దరి పాదాలకు మ్రొక్కించి ఆశీర్వదించమన్నాడు.

విష్ణుమాయా ప్రభావం నారద, పర్వతుల్ని ఆవరించింది. శ్రీమతిని చూసి మైమరచి నాకంటే నాకు శ్రీమతితో వివాహం జరిపించమని అంబరీషుణ్ణి కోరారు. శ్రీమతి నాది అంటే నాది అని ఇద్దరూ తమలో తాము వాదులాడుకోసాగారు. వెంటనే తమతో వివాహం నిశ్చయం చేయమని అంబరీషుణ్ణి ఒత్తిడి చేశారు.

అంబరీషుడు మునుల వాలకానికి దిగ్భ్రాంతుడై నోటమాట రాకుండా ఉండిపోయాడు. శ్రీమతి తనకు స్వయంవరం ఏర్పాటు చేయమని తండ్రితో చెప్పింది.

అంబరీషుడు నారద, పర్వతులతో, "మీ ఇద్దరికిద్దరూ మహర్షి శ్రేష్ఠులే! మీ ఇద్దరూ నన్ను ఇరుకులో పెట్టడం భావ్యం కాదు గనుక, నా కుమార్తెకు స్వయంవరం చాటిస్తున్నాను. స్వయంవరానికి మీరిద్దరూ రావలసిందిగా ప్రార్థిస్తున్నాను!" అని చెప్పాడు.

బిక్కముఖాలు వేసుకొని మునులిద్దరూ వెళ్ళిపోయారు.

శ్రీమతిని ఎలాగైనా తనదిగా చేసుకోవాలని నారదుడికి ఊహలమీద ఊహలు, ఉపాయాలమీద ఉపాయాలు తోచాయి. నారదుడిని శ్రీమతి వరించకుండా ఉంటే చాలు అని పర్వతుడు ఆలోచించసాగాడు.

నారదుడు విష్ణువు దగ్గరికి వెళ్ళి మణికిరీటము, కౌస్తుభమణి, వైజయంతీ మాల మొదలైన విష్ణువేషాన్ని తనకు ఇవ్వమని అడిగాడు. విష్ణుమూర్తి తన రూపాన్ని అలాగే నారదుడికి ఇచ్చాడు.

నారదుడు వెళ్ళాక పర్వతుడు వచ్చి విష్ణుమూర్తిని స్తుతించి, స్వయంవరంలో నారదుడి ముఖం కోతిముఖంగా మారేలాగ చేయమని కోరాడు. విష్ణుమూర్తి సరే అని చెప్పాడు.



దయ్యాల సంచీ

ఒకానొకప్పుడు ధనికులైన భార్యాభర్తలు ఉండేవారు. వారికి జినహో అనే కొడుకు ఉండేవాడు. కొడుకును పెంచడానికి వాన క్యూన అనే ఒక వృద్ధసేవకుణ్ణి నియమించారు. అతడు పిల్లవాడికి రకరకాల కథలు చెప్పేవాడు. పిల్లవాడు కథల్ని చాలా ఇష్టంగా వినేవాడు. ఆతడు చెప్పే కథల్లో భయంకరమైన వింతజంతువులూ, క్రూరమైన పిశాచాలు, దేవదూతలు, అందమైన యువరాణులు, వీరులు, కరుణాహీన దయ్యాలైన రాజులు వచ్చేవారు.

వీరితో పాటు ప్రతి కథలోనూ ఒకదయ్యం తప్పకుండా వచ్చేది. ఆ కథలు జినహోకు చాలా బాగా నచ్చాయి. అందువల్ల వాటిని తను మాత్రమే వినాలని పట్టుబట్టాడు. అందువల్ల ఆ కథల్ని సేవకుడు ఇతరులకు చెప్పడానికి అనుమతించేవాడు కాదు. తను కూడా విన్న కథలను వేరెవ్వరికీ చెప్పేవాడు కాదు. అలా చేయడం వల్ల కథల్లోని దయ్యాలను మరెక్కడికీ వెళ్ళనివ్వకుండా కట్టిపడవేయవచ్చునన్న ఆలోచన!

కథలు చెప్పే సేవకుడైనవాన్‌క్యూన్‌దయ్యాలకని ప్రత్యేకంగా ఉచ్చుదారంతో ఒక తోలు సంచీని తయారు చేసి, దాన్ని జినహో పడక గదిలోని గోడకు తగిలించాడు. ప్రతిరాత్రి జినహో నిద్రపోయే ముందు సేవకుడు సంచీని ఒడిలో మూసుకుని కథ చెప్పేవాడు. కథ మొదలుపెట్టినప్పుడు సంచీ మూతిని తెరిచేవాడు. కథలోని దయ్యం అందులోకి వెళ్ళేది. అదే కథను మళ్ళీ ఎవరైనా చెబితే తప్ప ఆ దయ్యం ఆ సంచీ నుంచి వెలుపలికి రాలేదు. వానక్యూన సంచీ మూతిని గట్టిగా బిగించి మళ్ళీ గోడకు తగిలించేవాడు.



ఇలా రోజులూ, వారాలూ, నెలలూ, సంవత్సరాలూ గడిచాయి. వానక్యూన ఒకసారి చెప్పిన కథను మళ్ళీ ఎప్పుడూ ఎవరికీ చెప్పలేదు. జినహో కూడా తను విన్న కథను మరెవ్వరికీ చెప్పలేదు. సంచీలో చేరిన దయ్యాలు వెలుపలికి వచ్చే మార్గం లేక తపించసాగాయి. కథలు చెప్పడంలో వాన్‌క్యూన్, వినడంలో జినహో నిమగ్నులైపోవడం వల్ల తోలు



సంచీలో దయ్యాలు బాధతో పిట్టించే శబ్దాలను వినలేకపోయేవారు.

అంతలోనే జినుహో పదిహేనేళ్ళవాడయ్యాడు. అప్పటి ఆచారం ప్రకారం పెళ్ళీడు కొచ్చాడు. వాడి తల్లిదండ్రులు ఒక చక్కని అమ్మాయిని తమ కోడలుగా చేసుకోవాలనుకున్నారు. ధనిక వర్తకుడి కూతురైన ఆ అందమైన అమ్మాయి పేరు మినజీ.

పెళ్ళిరోజు రానేవచ్చింది. పెళ్ళికొడుకు జినుహో, అతని తండ్రి పెళ్ళికూతురు ఇంటికి బయలుదేరడానికి ఉదయమే సిద్ధమయ్యారు. రానున్న పెళ్ళికూతురికి ఆప్యాయంగా స్వాగతం పలకడానికి ఇంట్లోని పనివాళ్ళందరూ ఏర్పాట్లలో,హడావుడిగా ఉన్నారు.

ముసలి సేవకుడు వానక్యూన, ఇంట్లోని ఒక్కొక్క గదినీ పరిశీలించి చూస్తూ, ఏర్పాట్లను గమనించసాగాడు. అలా చూస్తూ, జినుహో గదిలోకి తొంగిచూశాడు. ఏవో గుసగుసలు వినిపించాయి. ఒక్క అడుగు వెనక్కు వేసి సద్దు చేయకుండా ఆలకించాడు. విభిన్న కంఠస్వరాలు వినిపించాయి. ఎవరూ లేని చోట ఇన్ని కంఠస్వరాలు ఎలా వచ్చాయా అన్న ఆశ్చర్యంతో గదిలోపలికి వెళ్ళాడు. అతని చూపులు తోలుసంచీ మీద పడ్డాయి. అది అటూ ఇటూ కదులుతోంది. ఆ సంచీ లోంచే గుసగుసలు వినిపించాయన్న సంగతి అతడు ఊహించాడు. అవి దయ్యాల మాటలు అని గ్రహించగానే అతడు, పిల్లిలా అడుగు మీద అడుగు వేసుకుంటూ వెళ్ళి, సంచీకి చెవులు ఆనించి గుసగుసలను విన్నాడు.

“కుర్రవాడికి ఈరోజు పెళ్ళి కాబోతున్నది. మనల్ని ఇన్నాళ్ళిలా ఊపిరాడకుండా బంధించినందుకు మన పగతీర్చుకోవడానికి ఇదే సరైన సమయం. మనం వాణ్ణి చంపుదాం. వాడు చచ్చాక, ఎవరో ఒకరు ఈ సంచీ మూతి విప్పి మనకు విముక్తి కలిగించకపోరు!”

“అవును, అవును, అలాగే చంపుదాం. అయితే ఎలా?”

“నేను విషపు బావి కథలోని దయ్యాన్ని. పెళ్ళికూతురు ఇంటికి వెళుతూన్న దారిలో నేనొక బావిని వచ్చేలా చేస్తాను. దప్పికగొన్న వాడు బావిని చూడగానే నీళ్ళు తాగడానికి ఆగుతాడు. అంతే ... ఆ పైన అంతే సంగతులు ఆ హా హా!”

“బాగుంది. ఒకవేళ వాడు బావివద్ద ఆగి నీళ్ళు తాగకుండానే వెళ్ళిపోయాడే అనుకుందాం. విషపు పిప్పిళ్ళ కథలోని దయ్యమైన నేను ఊరుకుంటానా? దారికి పక్కనే

చెట్టుగా చేతికి అందే పళ్ళతో కనిపించి ఊరిస్తాను. పండు కోసి రుచి చూశాడంటే చాలు! వాడిపని అయిపోతుంది. ఆ హా హా!"

"ఒకవేళ దానిని కూడా తప్పించుకుని పెళ్ళికూతురు ఇల్లు చేరుకున్నాడే అనుకుందాం. నా కథలో కనకనలాడే మేకు మారి. దానిని నేను అతడు కాలు పెట్టే మెత్తకింద దాస్తాను. కాలు మోపగానే ... ఆ హా హా!"

"దాన్ని కూడా తప్పించుకుంటే, నా కథలోని విష నాగసర్పాన్ని పెళ్ళి కూతురు పడక కింద ఉంచుతాను. అర్ధరాత్రి సమయంలో అది వెలుపలికి వచ్చి, వాణ్ణి కాటేస్తుంది... దాన్నుంచి తప్పించుకోవడం వాడితరంకాదు, ఆ హా హా!"

దయ్యాల కుట్రను విన్న వానక్యూన దిగ్భ్రాంతి చెందాడు. అవి సంచిలోపల ఉన్నప్పటికీ హాని కలిగించగల శక్తి వాటికిఉన్న సంగతి అతనికి తెలుసు.

వానక్యూన గబగబా ఇంటినుంచి వెలుపలికి వచ్చాడు. పెళ్ళికొడుకు తెల్లగుర్రం మీద వెళుతూన్న పరివారాన్ని చేరుకున్నాడు. తిన్నగా జినహో దగ్గరికి వెళ్ళి, "అయ్యా, ఈ రోజు, నీ గుర్రాన్ని నేను ముందుండి నడుపుతాను," అంటూ గుర్రం కళ్ళాన్ని పట్టుకున్నాడు.

"వద్దు, నువ్వు ఇంటికి తిరిగివెళ్ళు. అక్కడ నీకు బోలెడన్ని పనులున్నాయి!" అన్నాడు జినహో.

వానక్యూన అక్కడి నుంచి యజమానిని సమీపించి, "అయ్యా, ఈ రోజు చాలా గొప్ప రోజు కదా! ఈ రోజు చిన్నయజమాని గుర్రాన్ని నడిపించాలన్నది నా చిరకాల వాంఛ," అన్నాడు.

"సరే, అలాగే కానివ్వు. అనుమతి ఇస్తున్నాను," అన్నాడు జినహో తండ్రి.

వానక్యూన పరమానందం చెందాడు. ఎలాగైనా చిన్నయజమానిని దయ్యాల నుంచి కాపాడాలన్న కృతనిశ్చయంతో, గుర్రం ముందు నడవసాగాడు.

వానక్యూన అనుమానించినట్టే, దారి పక్కన బావి కనిపించగానే, నీళ్ళు తెమ్మన్నాడు జినహో. "అయ్యా, బావిలోనుంచి నీళ్ళు తోడడానికి చాలా సమయం పడుతుంది. అంతసమయం మీరు ఈ మండే ఎండలో ఉన్నట్టయితే, పెళ్ళి దుస్తులు చెమటకు తడిసిపోగలవు," అంటూ వానక్యూన ఆగకుండా ముందుకు వెళ్ళిపోయాడు.

దాహంగా ఉన్నప్పటికీ, సేవకుడి మాటల్లోనూ నిజం ఉందని గ్రహించిన జినహో మరేం మాట్లాడలేక పోయాడు. మరికొంత దూరం ముందుకు వెళ్ళాక, బాట పక్కన



వున్న చెట్టుకు తుప్పపళ్ళు చేతికి అందేలా నేలబారుగా కనిపించడంతో, "వెళ్ళి ఆ పళ్ళు కోసుకురా. వాటిని తిని దాహం చల్లార్చుకుంటాను," అన్నాడు జినహో.

"అయ్యో, ఇవాళ తమకు పెళ్ళి. వధు మా గారి ఇంట షడ్రసోపేతంగా విందు కాచుకుని ఉన్నప్పుడు, ఈ తుప్పపళ్ళు తింటారా?" అంటూ, జినహో సమాధానానికి ఆగకుండా, గుర్రం కళ్ళాన్ని పట్టుకుని వేగంగా ముందుకు నడవసాగాడు.

జినహో, యువకుడితో వాదన ఎందుకని మౌనం వహించాడు.

ఊరేగింపు ముందుకు సాగి కొంతసేపటికి పెళ్ళికూతురు ఇల్లు చేరుకున్నది. పెళ్ళికొడుకు గుర్రంపైనుంచి కిందికి కాలుమోపి దిగడానికి వీలుగా, ఇద్దరు యువకులు చిన్న మెత్తను తెచ్చివేశారు. వానక్యూన, దాన్ని దూరంగా తీసివేస్తూ, "చూడండి, అవి ఎంత మెత్తగా ఉన్నాయో! మా యజమాని కాలు జారితే మరేమన్నా ఉందా. వెళ్ళి చెక్కబల్ల తీసుకురండి," అన్నాడు.



ఒక యువకుడి దుందుడుకు ప్రవర్తనకు, జినహో, అతని తండ్రి, పెళ్ళికూతురు తండ్రితో సహా అక్కడ ఉన్న వారందరూ విస్తుపోయారు. అయినా, సేవకులు వెళ్ళి కొయ్యబల్ల తెచ్చి వేయడంతో వానక్యూన చెయ్యి అందివ్వగా, పెళ్ళికొడుకు గుర్రం పైనుంచి, కొయ్య బల్లపై అడుగు మోపి కిందికి దిగాడు.

పెళ్ళికొడుకు బృందం అలంకరించబడిన ఉద్యానవనంలోకి చేరింది. అందమైన దుస్తులతో ఆభరణాలతో అలంకరించిన పెళ్ళికూతురును వివాహ వేదిక మీదికి తీసుకు వచ్చారు. పెళ్ళి ఘనంగా జరిగింది. విందు భోజనాలు ఏర్పాటయ్యాయి. అవి ముగిశాక, పెళ్ళికొడుకూ కూతురూ పడక గదికి చేరడానికి ముందే, వానక్యూన పెద్ద కత్తితో లోపలికి వెళ్ళాడు. పడక మీది పట్టుపరుపులను తొలగించి, వాటి కింద దాక్కుని ఉన్న సర్పాన్ని తెగనరికాడు. అంతలో అందరూ అక్కడికి చేరారు. ఆ దృశ్యాన్ని చూసిన జినహో, "నాన్నా, వానక్యూన మన ప్రాణాలు కాపాడాడు!" అన్నాడు కృతజ్ఞతతో.

మరునాడు జినహో పెళ్ళికూతురును వెంటబెట్టుకుని తన పరివారంతో స్వగ్రామానికి తిరిగివచ్చాడు. విందు జరుగుతున్న సమయంలో, వానక్యూన జినహోను సమీపించి, నిన్నటి తన వింత ప్రవర్తనకుగల కారణాన్నీ, సంచీలోని దయ్యాల గురించీ చెప్పాడు. అంతావిన్న పెళ్ళికూతురు భర్తతో, "జినహో! ఈరోజు నుంచి నువ్వు నాకు ఆ కథలు చెప్పు. ఒక్కొక్క దయ్యంగా వదిలిపెడదాం," అన్నది సంతోషంగా.



ఋణవిముక్తి

ఒక గ్రామంలో రంగనాథం అనే పరమ లోభి ఒకడు ఉండేవాడు. అతను తన ఇంటి మీద పిచ్చుక వాలినా సహించలేక పోయేవాడు; బోలెడంత కూడబెట్టి కూడా కటిక దరిద్రుడిలా బతికేవాడు.


రంగనాథం భార్య చచ్చిపోయింది. తెలివితేటలు లేని కొడుకు ఒకడు ఉన్నాడు. రంగనాథం వాడికి గంజినీళ్ళు మాత్రమే పెట్టేవాడు. వాడు తిండికి ముఖం వాచి, కానీ దొరికితే చాలు, మిఠాయి దుకాణానికిపోయి, ఏదో ఒకటి కొనుక్కుతినేవాడు.

డబ్బు కూడబెట్టటానికి రంగనాథం ఒక ఉపాయం చేశాడు. అతను తన ఇంట్లో ఒక మూల గొయ్యి తీసి, అందులో ఒక బిందె పాతిపెట్టి, దాని మీద పెట్టిన మూతలో డబ్బులు పట్టేటంత సందు ఉంచి, ఆ సందు తప్ప, పైకి బిందెజాడ ఏమీ కనబడకుండా చేశాడు. అతను తనకు వచ్చే డబ్బులో స్వల్పంగా ఖర్చుకు ఉంచుకుని, మిగిలినది బిందెలోకి జారవిడిచేవాడు.

తండ్రి ఇలా చెయ్యటం కొడుకు ఒకనాడు చూశాడు గాని, డబ్బులను తండ్రి భూమిలో ఎందుకు వేస్తున్నదీ ఊహించలేకపోయాడు. వాడు తన తండ్రిని, "అదేమిటి, నాన్నా? ఇంకో పైటకు మా కల్యా కొనకుండా చిల్లర డబ్బులు భూమిలోకి అలా జారవిడుస్తున్నామో?" అని అడిగాడు.

రంగనాథం వాడితో, "చూడు, బాబూ, భూమిలో మనకు అప్పుపెట్టిన ఋణదాతలున్నారు. వారికి మనం చాలా ఇవ్వవలసి ఉంది. మనం బీదవాళ్ళం గనక ఒక్కసారిగా అంతా ఇవ్వలేం. అందుకే రోజూ కొంచెం కొంచెంగా వారికి ముట్టజెప్పుతున్నాను. నేను వేసే ప్రతి చిల్లిగవ్వా వారికి ముట్టుతుంది," అన్నాడు.

ఈ మాట కొడుకు నమ్మేసి, తన తండ్రి లోభిగా బతకటం ఇందుకే కాబోలు అనుకున్నాడు. వాడికి ఋణదాతల మీద పట్టరాని కోపం కూడా కలిగింది. వాడు తండ్రితో, "వాళ్ళ మూలాన్నేగదా మనం ఇలా రోజూ



కడు పిూ కట్టుకుంటు న్నాం? వా ళ్ళకు ఇయ్యటం మానేసి మనం రెండు పూటలా కావలసినంత కడు పిూనిండా తింటే సిరి,'' అన్నాడు.

కొడు కు ధోరణి చూస్తు వాడు తన ప్రియ త్నానికి అడ్డంతగిలేటట్టు కనిపించేసరికి, వాణ్ణి బెదరగొట్టటానికి రంగనాథం, ''చూ డు, బాబూ! వాళ్ళు సామా న్యులు కారు. ఒక్క రోజు మనం డబ్బులు వెయ్యటం మానితే, పెద్దపెద్ద కత్తులతో వాళ్ళు వ నని నరకటానికి వస్తారు,'' అన్నాడు.

రంగనాథం కొడు కు బు ర్రలో ఈ మా టలు నాటు కున్నాయి.

చలికాలంలో ఒక రాత్రి భోజనాలవేళ ఒక బైరాగి, ''ధర్మదాతలు, పట్టెడు అన్నం పెట్టించండి,'' అంటూ తలు పితోసు కుంటూ లోపలికి వచ్చాడు.

అది చూ సి రంగనాథానికి పిట్టరాని ఆగ్రహం వచ్చి, ''ఇది వీ తాత కట్టించిన ధర్మసత్రం కాదు,'' అని అరిచాడు.

బైరాగి బిత్తరపోయి, ''అయ్యా, భోజనం సంగతి దేవుడెరుగు. ఈ రాత్రికి నన్నీ వసారాలో పడు కోనివ్వ్యండి,'' అని ప్రార్థించు పడ్డాడు.

రంగనాథం వు రింత వు ండిపడి, ''చెప్తూ తూ ంటే వు నిషివి కావూ? నీకు పరిచర్యలు చెయ్య టానికి నేనేవు న్నా బాకీ ఉన్నానా? వెళ్ళు!'' అంటూ ఆ బైరాగిని మెడపట్టి బయటికి గెంటాడు.


''నాకు కాకపోతే మరెవరికో బాకీ ఉండటం వ్మూ లాన్నే ఇలా పిస్తి లు ంటూ కూడబెట్టు తున్నావు. నువ్వు సంపాదించినదంతా మరెవడికో దక్కుతు ంది. దాన్ని అను భవించే అర్హత నీకుండదు,'' అన్నాడు బైరాగి.

''నీలాటి పాపిష్టివు ఖాలను ఇంట్లోకి రానిస్తు అదే జరగవచ్చు. ఈ రాత్రి బయ ట చలిలో అఘో రించావంటే నీకూ తెలు స్తుంది అను భవం,'' అన్నాడు రంగనాథం కసిగా.

''సివు యు ం వస్తు నీకూ అదేగతి పట్టు తు ంది వు డిసిపడకు!'' అన్నాడు బైరాగి.

''లంకంత ఇల్లు ఉండగా నా కెందు కు అలా జరు గు తు ందిరా? వీధు లన్నీ ఉన్నవి నీలాంటి వెధవల కోసమేరా!'' అంటూ రంగనాథం దభీవు ని తలు పిూశాడు.

కొన్నాళ్ళ అనంతరం రంగనాథానికి అను కోకుండా ప్రయాణం తగిలింది. అతను తన కొడు కుతో, ''ఒరేయ్, ఇల్లు జాగ్రత్త. రోజూ వచ్చిన డబ్బులు భూ వి లో వేస్తూ ఉండు. నేను రెండు, మూడు రోజుల్లో తిరిగి వస్తాను,'' అని చెప్పి వెళ్ళిపోయాడు.



రంగనాథం కొడుకు, చేతికి అందిన చిల్లర డబ్బులు భూమిలో వెయ్యటం ఇష్టంలేక, దానితో మిఠాయి కొనుక్కు తినసాగాడు. రెండు రోజులు గడిచాయి. మూడో రోజు రాత్రి ఒక చిత్రం జరిగింది. అర్ధరాత్రివేళ ఎవరో తలుపు కొట్టారు. రంగనాథం కొడుకు నిద్రమొహంతో లేచి వెళ్ళి తలుపు తీశాడు. ముగ్గురు దొంగలు కత్తులూ, కటార్లతో లోపలికి వచ్చారు.

కుర్రవాడికి వాళ్ళను చూడగానే తండ్రి ఎప్పుడో చెప్పిన మాట గుర్తుకొచ్చింది. వాళ్ళు తప్పక భూదాతలై ఉంటారనుకున్నాడు వాడు. తాను రెండు రోజులుగా వాళ్ళకు డబ్బువెయ్యలేదు!

వాడు వాళ్ళతో, "అయ్యా, భూదాతలూ! మన్నించండి! డబ్బు చేతికి రానందువల్ల రెండు రోజులుగా భూమిలో డబ్బు వెయ్యని మాట నిజమే. మా నాన్న గనక ఇంట్లో ఉంటే మీ డబ్బు ఎంతో కొంత వెయ్యకుండా నిద్రపోయే వాడు కాదు. ఆయన ఊళ్ళోలేడు. నాకు ఆ పని చెయ్యటం చేతకాలేదు. రేపు మీ డబ్బు మొత్తం అంతా ఎలాగైనా సరే అందులో వేస్తాను. ఈ సారికి నన్ను వదిలి వెయ్యండి!" అన్నాడు.

వాడు ఏమంటున్నదీ వాళ్ళకు అర్థంకాలేదు. కాని డబ్బు ఎక్కడో తమ కోసం వేస్తున్నట్టు వాళ్ళకు స్పష్టమయింది. వారిలో ఒకడు కుర్రవాడితో, "ఏదీ? మీ నాన్న డబ్బు ఎక్కడ వేస్తున్నాడు? చాలాకాలంగా మాకు డబ్బు చేరలేదు?" అన్నాడు.

రంగనాథం కొడుకు అక్కడ ఉన్న మంచం పక్కకు నెట్టి, బిందె పాతినచోటు దొంగలకు చూపాడు. దొంగలు అక్కడ తవ్వి, బిందెను పైకి తీశారు. దాని నిండా మొయ్యలేనంత చిల్లర ఉన్నది. దొంగలు దాన్ని తీసుకుని వెళ్ళిపోయారు.

మర్నాడు రంగనాథం ఊరు నుంచి తిరిగి వచ్చి, బిందె ఉండవలసిన చోట గొయ్యి చూసి, లబో దిబో మన్నాడు. "నా బిందె! నా డబ్బు!" అంటూ బావురుమని ఏడుస్తూ, జుట్టు పెక్కున్నాడు.

తండ్రి ప్రవర్తన చూసి కొడుకు, "అదేమిటి, నాన్నా, మన సొమ్మంతా దొంగలెత్తుకుపోయినట్టు బాధ పడుతున్నావు?" అని అడిగాడు.

"అయితే, తీసి దాచావా?" అని రంగనాథం కొడుకును అడిగాడు ఆశగా.

"నువ్వేమీ కంగారు పడకు. అది వాళ్ళ సొమ్ము గనక వాళ్ళను తీసుకుపోనిచ్చాను," అన్నాడు కొడుకు.

రంగనాథానికి ఒళ్ళు మండిపోయింది. అతను తన కొడుకు గొంతు పట్టుకుని, "ఎవర్రా వాళ్ళు? నా సొమ్ము వాళ్ళదెలా అయింది?" అని అరిచాడు.

"అదే, నాన్నా! ఆనాడు నువ్వు చెప్పావు చూడూ, ఆ ఋణదాతలే వచ్చారు," అంటూ కొడుకు రంగనాథానికి జరిగినదంతా వివరించాడు.

"ఒరేయ్, బుద్ధి గడ్డి తిని నీతో అలా చెప్పాను! ఆ వచ్చింది పచ్చి దొంగలురా! ముక్కూ మొహమూ తెలియని వాళ్ళు వచ్చి అర్ధరాత్రి తలుపు కొట్టితే, బుద్ధి ఉన్నవాడివైతే తలుపులు తీస్తావురా?" అన్నాడు రంగనాథం.

అయ్యో! తనవల్ల పొరపాటే జరిగింది. ఇంకెప్పుడూ అలా చెయ్యరాదని నిర్ణయించుకున్నాడు రంగనాథం కొడుకు.

తనకు జరిగిన అన్యాయం గురించి న్యాయస్థానానికి ఫిర్యాదు చేసినట్టయితే తన డబ్బు గురించి అందరికి తెలిసిపోతుందని, రంగనాథం రాత్రివేళ దొంగలను అన్వేషిస్తూ చుట్టుపట్ల గ్రామాలు తిరగసాగాడు. అతను ఒక రోజు అర్ధరాత్రి ఇంటికి తిరిగి వచ్చి తలుపు మీద కొట్టాడు. ఎంతగా గొంతు చించుకుని అరిచినా ప్రయోజనం లేకపోయింది. తన కొడుకు మతిమాలిన వాడయినందుకు విచారిస్తూ, రంగనాథం వీధి తలుపు మీదే చేరగిలబడ్డాడు. చలికి ఒళ్ళు కొంకర్లు పోయింది. తెల్లవార్లూ చలికి బిగిసి, తెల్లవారగట్ల రంగనాథం కునుకు తీశాడు.

ఆ సమయంలో అటుగా వెళుతున్న బైరాగి రంగనాథాన్ని తట్టిలేపి, "అయ్యా, లంకంత ఇల్లు ఉండగా, ఈ చలిలో ఇలా వీధిలో పడుకున్నావేం?" అని అడిగాడు.

"ఏం చెప్పమంటావు? ఆనాడు నువ్వన్న మాటలు శాపంలా తగిలాయి. ఒకడికి పెట్టకుండా, నేను తినకుండా కూడబెట్టినదంతా దొంగలు దోచుకున్నారు," అన్నాడు రంగనాథం.

"అలా అనుకోవద్దు. వాళ్ళు దొంగలు కారు, ఋణదాతలు, ఋణవిముక్తి అయినందుకు సంతోషించండి," అంటూ బైరాగి సాగిపోయాడు.

ఆ నాటి నుంచీ రంగనాథం మారిపోయి, తాను తింటూ, ఇతరులకు ఇంత పెడుతూ, సుఖంగా చాలాకాలం జీవించాడు.



15

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

కుట్రతో సింహాసనాన్ని ఆక్రమించిన వీరసింహుడికి వ్యతిరేకంగా వసంతుడనే యువకుడి నాయకత్వంలో తిరుగుబాటు బయలుదేరింది. రాజు శాంతిదేవుడు మారువేషంలో వారికి సాయపడుతూ వచ్చాడు. వసంతుడు యువకులకు శిక్షణనిస్తున్న స్థావరాన్ని అమరసింహుడి నాయకత్వంలో వీరసింహుడి సైనికులు చుట్టుముట్టారు. యువకులు తప్పించుకున్నారు. రాజు, అమరసింహుడి తలను తెగనరికాడు. ఆ సమయంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు.

చిత్రాలు: గాంధి అయ్య

వసంతుడు రాజు శాంతదేవుణ్ణి జలపాతం సమీపంలోని గుహలోపలికి మోసుకువెళ్ళి కింద పడుకోబెట్టి, నీళ్ళ తేవడానికి వెళ్ళాడు.










వసంతా, నేనెవరన్న సంగతి నీ అనుచరులెవ్వరికీ తెలియనివ్వలేదు. తెలుసుకదా?
నేనూ, ఎవరికీ చెప్పలేదు ప్రభూ!


ప్రభూ! గాయం అంత తీవ్రమైనది కాదనుకుంటాను. తెల్లవారగానే ...
తెల్లవారే వరకు ప్రాణాలతో ఉంటానన్న నమ్మకం లేదు, వసంతా!


రాజు వక్షస్థలం నుంచి నెత్తురు కారడం వసంతుడు గమనించి వెంటనే కట్టుకట్టాడు.
తెల్లవారాక, అంతా చెప్పవచ్చు!
రేపా, వసంతా?


ఇప్పుడే చెప్పాలి. నేను లేకపోయినా తిరుగుబాటును మీరు దీటుగా సాగించాలి.
ప్రభూ! తమరు లేకపోతే మరెవరికోసం మేము పోరాటం సాగించాలి?


మహారాణిగారు లేరు. యువరాజు జాడ తెలియ....
యువరాజు బతికే ఉన్నాడు.


యువరాజు బతికే ఉన్నారా?
జయానందముని ఆశ్రమంలో పెరుగుతున్నాడు. నువ్వే యువరాజుకు సంరక్షకుడివి కావాలి. ఎప్పుడో ఒకరోజు ....


వసంతుడు రాజుగారి తలను మెల్లగా దించి ...


గుహాముఖద్వారం వద్దకు వెళ్ళి ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూడసాగాడు.



యువరాజు జయానందముని
ఆశ్రమంలో ఉన్నారు!
నేను మునిని సందర్శించాలి!
ఏవో అడుగుల చప్పుడు
వినిపిస్తున్నాయి.
వసంతుడు ఆశ్చర్యపడ్డాడు...
వాళ్ళందరూ
మునికుమారుల్లా
ఉన్నారు.


మేము
జయానందముని
శిష్యులం.
రాజుగారి భౌతికకాయాన్ని
ఆశ్రమానికి తీసుకురమ్మని,
ముని మమ్మల్ని పంపారు.
అంటే, రాజుగారి
మరణం గురించి మునికి
అప్పుడే తెలిసిపోయిందన్న
మాట!
అవును. రాత్రే
తెలిసింది.


ముని
శిష్యుడొకడు
పాడెను తయారు
చేశాడు.
తెల్లవారాకే, మమ్మల్ని
ఇక్కణ్ణించి
బయలుదేరమన్నారు.


మహారాణి సమాధి పక్కనే,
రాజుగారిని కూడా సమాధిచేయా
లని గురువు ఆదేశించారు.


ముగ్గురు శిష్యులతో కలిసి, వసంతుడు
రాజు భౌతిక కాయాన్ని, మోసుకుంటూ
ఆశ్రమానికి బయలుదేరాడు.


కొంతసేపటికి వాళ్ళు ముని
ఆశ్రమాన్ని చేరుకున్నారు.



.... జయానందముని
ఎదురువచ్చాడు.



భౌతిక కాయాన్ని గోతి దగ్గరికి తీసుకువెళ్ళండి.


వసంతుడు తలపైకెత్తి అక్కడున్న పసివాణ్ణి చూశాడు.
యువరాజు!


జయానందముని చెప్పినట్టు పసివాడు కొన్ని కర్మలు చేశాడు.


భౌతికకాయాన్ని గోతిలోకి దించారు. యువరాజు దానిమీద పువ్వులు చల్లాడు.
ఆర్యా, ఇకవాళ్ళు గోతిని పూడ్చనివ్వు.


జయానందముని తలపంకించడంతో, శిష్యులు అక్కడినుంచి వెళ్ళిపోయారు.


వసంతుడు మునికి పాదాభివందనం చేశాడు.
మహాత్మా! నన్ను ఆశీర్వదించు!


ఈటె దిగబడ్డాక శాంతిదేవుడు బతకడని గ్రహించాను.
ఆయనను ఎక్కడ భూస్థాపితంచేయాలో నిర్ణయించాను.
-(ఇంకావుంది)

ప్రతి నీటిబొట్టూ విలువైనదే!



"ఎండ మహా తీవ్రంగా మారింది!" అంటూ వచ్చిన వీణతండ్రి సోఫాలో కూర్చుని టై, షూ విప్పాడు. గ్లాసెడు చల్లటి నీళ్ళు తేవడానికి వీణ పరిగెత్తింది.

అప్పుడే వీణతల్లి లోపలికి వచ్చింది. ఆమె ముఖం విచారంగా మారింది. దానిని గమనించిన వీణ తండ్రి, "ఏమయింది, రాధికా?" అని అడిగాడు ఆశ్చర్యంగా.

"రెండు గంటల క్రితం నీళ్ళ సరఫరా ఆగిపోయింది. మళ్ళీ ఎప్పుడు వస్తుందా అని కనుక్కోవడానికి వెళ్ళాను. ఇలా జరగడం ఈ వారంలో ఇది మూడో సారి. మన కాంపౌండ్‌లో ఉన్న నాలుగు బోరు బావుల్లోనూ నీళ్ళు బాగా తగ్గిపోయాయి. అందువల్ల రోజువిడిచి రోజే సరఫరా జరుగుతోంది. పరిస్థితిని చూస్తుంటే మూడు రోజులకు ఒకసారే సప్లై ఉంటుందని అసోసియేషన సెక్రటరీ చెబుతున్నారు," అని వివరించింది రాధిక.

"పోయిన వారం, అందరి దగ్గరా బోరు బావిని బాగు చెయ్యడానికని డబ్బులు వసూలు చేశారు కదా, మరి ఆ పని ఏమయింది?" అని అడిగాడు వీణతండ్రి.

"ప్రయత్నించారు గాని, ప్రయోజనం లేకపోయింది. మళ్ళీ కొత్తగా ఇంకొక బోరు వేయాలనుకుంటున్నారు. అందులోనైనా నీళ్ళు పడతాయనే గ్యారంటీ లేదు," అన్నది రాధిక విచారంగా.

వాళ్ళ మాటలను శ్రద్ధగా వింటూన్న వీణ, "బోరు బావుల సంగతి సరే. అయినా, మనం నీళ్ళను పొదుపు చెయ్యడానికి ఏమీ చెయ్యలేమా?" అని అడిగింది తల్లిని.

"ఎందుకు చేయలేం? మనం నీళ్ళను జాగ్రత్తగా వాడినట్టయితే బాగా పొదుపు చెయ్యవచ్చు. నీళ్ళను వృథా చెయ్యకూడదు. పళ్ళు తోముకునేప్పుడు కొళాయిని మూసి ఉంచడం; స్నానం చెయ్యడానికి షవర్‌ను ఉపయోగించకుండా బకెట్‌లో నీళ్ళు తీసుకువెళ్ళడం, ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే చాలు," అన్నది తల్లి.

"నిజంగానా! నాకు తెలియనే తెలియదు," అంటూ ఆశ్చర్యంగా చూసిన వీణ, "ఇకపైనేను నీళ్ళను పొదుపుగా వాడడానికి ప్రయత్నిస్తాను. ప్రతి నీటి బొట్టూ చాలా విలువైనదని తెలుసుకున్నాను కదా!" అన్నది.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

శుశ్రుతుడు ప్రప్రథమ శస్త్ర చికిత్సవేత్త



క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందిన శుశ్రుతుణ్ణి మొట్ట మొదటి భారతీయ శస్త్రచికిత్స వేత్తగా చెప్పవచ్చు. ఆయన్ను వేదముని విశ్వామిత్రుడి వంశానికి చెందిన వాడిగా చెబుతారు. వారణాసిలోని ధన్వంతరి వద్ద ఆయన గురుకులంలో శుశ్రుతుడు వైద్య విద్యను అభ్యసించాడు.

ఆయన అనుసరించిన శస్త్ర చికిత్సావిధానాన్ని వివరిస్తూ 'శుశ్రుత సంహిత' అనే గ్రంథాన్ని రచించాడు. ఈ సంహితలో 20 పదునైన పరికరాల గురించీ, 101 రకాల ఇతర పరికరాలగురించీ ఆయన వివరించాడు. వాటి ఆకారాలను పోలిన పక్షులు, జంతు మృగాల్ల ఆయా ఉపకరణాలకు పేట్టడం జరిగింది. చెట్టు బెరడు, నార, జంతువుల నరాలు, శస్త్ర చికిత్సలో సన్నటి దారాలుగా ఉపయోగించబడ్డాయి.

శుశ్రుతుడు శరీరంలో పైపై చర్మ శస్త్ర చికిత్సలే కాకుండా, సూక్ష్మమైన నేత్ర శస్త్ర చికిత్స, మూత్ర నాళాల చికిత్స కూడా చేయడంలో సిద్ధహస్తుడు గా పేరు గాంచాడు.

మన పరిసరాలు :

మాంసాహార మొక్క!

చాలా అమాయకంగా కనిపించే మొక్కలు ప్రాణులను పట్టి తింటాయా? అవును, పిచ్చర్-ప్లాంట్ లాంటి కొన్ని మొక్కలు తింటాయి. ఇవి బొద్దింకలు, బీటిల్స్ మొదలైన కీటకాలను పట్టి హాయిగా తినేస్తాయి. ఈ మొక్కల ఆకుల చివర పిచ్చర్ అంటే కూజా లాంటి సంచులు ఉంటాయి. ఈ సంచుల్లో కొన్ని రకాల ద్రవాలు ఊరుతూ ఉంటాయి. సంచుల్లో పడ్డ కీటకాల శరీరాల్లోని పోషక పదార్థాలను ఈ ద్రవాలు పీల్చుకుంటాయి.

పిచ్చర్ ప్లాంటలో-మొక్కలు, తీగలు అనే రెండు రకాలు ఉన్నాయి. నేల మీద మొక్కల్లో రెండు రకాల పిచ్చర్లు కనిపిస్తాయి. నేలకు ఆనుకుని ఉన్న ఆకులలోని పిచ్చర్ల అడుగు భాగం సిలిండర్ గా వెడల్పుగా ఉంటుంది. నేలకు కాస్త ఎత్తులో ఉన్న ఆకుల్లోని సంచుల అడుగు భాగం మొనదేలి ఉంటుంది.



పిచ్చర్ పరిపూర్ణంగా అభివృద్ధి చెందిన తరవాతే, మూత తెరుచుకుంటుంది. ఒకసారి తెరుచుకుంటే, అది పక్కకు జరగడం వల్ల, ఆ తరవాత అటూ ఇటూ కదలజాలదు. పిచ్చర్ లోపలి గుండ్రటి అంచుల్లో ఉన్న దంతాల్లాంటి భాగాల మధ్య మకరందం స్రవించే గ్రంథులు ఉన్నాయి.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

కళ్ళజోళ్ళు

కళ్ళజోళ్ళు ఎప్పుడు కనుగొనబడ్డాయో సరిగ్గా తెలియదు. 1266వ సం.లో రోజర్ బేకన అనే ఆంగ్ల పై జారి–ెుజీ పీద గాజు వు క్కను ఉంచడం ద్వారా పిుస్తకాల్లోని అ˘రాలను పేద్ద విగా కనిపించేలా చేయు వచ్చని కను గొన్నాడు. అదే ఈనాటి కళ్ళజోళ్ళకు ఆరంభ ప్రియు త్నం అని చెప్పవచ్చు.

అల్లు సప్పటికీ, 1352వ సం.లో ఇటలీలో చిత్రించబడిన కార్డినాల చి త్రవే –కళ్ళద్దాలు పేట్టు కున్నట్టు కనిపించే మొట్టమొదటి చిత్రం.

పిుస్తకాలు అచ్చులో రావడం ఆరంభవు య్యాక కళ్ళద్దాల అవసిరం బాగా పేరిగింది. 16వ శతాబ్దం నాటికి ఉత్తర ఇటలీ లోనూ, ద˚ఐ జర్మనీలోనూ వీటిని విరివిగా తయా రు చేయు డం ప్రారంభించారు.

ఇవాళ చూ పిుసిరి గ్గా కనిపించ డానికే కాకుండా రకరకాల ప్రయోజనాలు ఆశించి కళ్ళద్దాలు ధరిస్తున్నారు. వెలుగును తగ్గించి ఎండలోనూ చల్లగా ఉండడానికి నల్లద్దాలు పేట్టు కుంటు న్నారు. ఇ ది ఫ్యాషిన గానూ ఉంటోంది. కర్మాగారాల్లో పినిచేసువారు ఇనప్రా రెడ్ కిరణాలను అడ్డు కోవడానికి కొన్ని కట కాలను, రాత్రు ల్లో పినిచేసు రంగు లకటకాలను ఉపియోగిస్తారు.



లోకజ్ఞానం :

కొందరు కవులు/మహనీయుల గురించి ప్రస్తావించ బడింది. వారెవరో మీకు తెలుసా?



1. ఒకప్పుడు రత్నాకరు డనేుుఐరు తో దారి దోపిడీలు చేస్తూ బతికిన దొంగ ఉత్త రోత్తరా వు హావు నిగా వూ రి గొప్ప కావ్యాన్ని రచించాడు. ఆయు న ఎవరు?
ఎ) నందనార్ బి) వళ్ళువర్
సీ) వాల్మీకి



2. క ష్ణి భక్తురాలు అల్లు న ఆ కవల్లు త్రి శ్రీ క ష్ణు ణ్ణి కీర్తిస్తూ అనేక గీతాలు రచించింది. రాజస్థానలో జన్మించిన ఆమె పేరేమిటి?
ఎ) శారదా దేవి బి) ఆండాళ
సీ) వీ రాబాల్లు



3. దాదాపిు70 సిద్ధాంతాలను తన అద్వైత వేదాంతంలో సివు న్వయు పిరిచారు. ఆయు న ఎవరు?
ఎ) ఆదిశంకరు లు
బి) రావూ ను జాచార్యు లు
సీ) భాసు డు



4. 'ఆసియా జ్యోతి'గా ప్రసిద్ధిగాంచిన వు తబోధకుడు ఎవరు?
ఎ) శ్రీరావు క ష్ణి పిరవు హంసి
బి) గౌతవు బు ద్ధ డు
సీ) రావూ ను జాచార్యు లు

(సివూ ధానాలు 66వ పుజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మా టలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయ్ర గలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



NARAYANAMURTHY TATA



NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలవు కాంపీటీషిన పొట్టుకార్డు పేవ్ర రా సి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు నవంబర్ 2004 సించికలో ప్రిచు రిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహు మా నం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమా వు, 82, డిఫేన్సఆఫెసిర్సకాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.



ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫొటో : విశ్వాసానికి చిర్ర నామా!
రెండవ ఫొటో : ఐశ్వర్యానికి హంగామా!!

అభినందనలు

జూలై నెల పోటీ ఫలితాలు

కొప్పిరెడ్డి
67-2-13/1/డి, అశోకనగర, జీపీటి కాలనీ,
కరణంగారి సేంటర్, కాకినాడ - 533 003.
తూ .గో. జిల్లా (అం.ప్ర)

సమాధానాలు

1. సీ) వాల్మీకి
2. సీ) వీ రాబాల్కు
3. ఎ) ఆదిశంకర్ర లు
4. బి) గౌతవు బు ద్ధు డు

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)



చందమామ

నవంబర్ 2004 సంచిక

పిల్లల ప్రత్యేక సంచిక

కథలూ, చిత్రాలూ/వర్ణచిత్రాలూ పంపండి! (6-15 ఏళ్ళ వయసు) బాలరచయితలకూ - చిత్రకారులకూ ఆహ్వానం!

కథలు

- ఒక్కొక్కరు 3 ఎంట్రీలవరకు పంపివచ్చు
- ఎంట్రీలు చందమామ వెలువడుతూన్న ఏ భాషలోనైనా ఉండవచ్చు
- 500 పదాలకు మించకూడదు
- చక్కని పేర్లు పెట్టండి
- ఎంపికయిన కథలను అన్ని భాషలలోనూ ప్రచురిస్తాం.

చిత్రాలు

- ఒక్కొక్కరు 3 ఎంట్రీల వరకు పంపివచ్చు
- కనిష్ఠం సైజు 15x10 అంగుళాలు
- పురాణాలలోని ఏదో ఒక ఘట్టాన్ని, దృశ్యాన్ని చిత్రంగా/వర్ణచిత్రంగా వేసి, క్లుప్తమైన వివరణతో పంపాలి
- ఎంట్రీల ఆధారంగా ఎంపికయిన చిత్రకారులు, కథలకు బొమ్మలు వేయడానికి చెన్నయ్ రావడానికి సిద్ధంగా ఉండాలి
- ప్రయాణం ఖర్చులు ఇస్తాం.

ఇతర నిబంధనలు

- మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో (కలర్) ఒకటి జతచేయాలి
- మీ పేరు, వయసు, (పుట్టిన తేదీ) చదివే తరగతి, పాఠశాల, పిన్ కోడ్‌తో సహా మీ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్, ఎంట్రీల వివరాలు విడిగా ఒక పేపర్ మీద రాసి జతపరచాలి
- ఎంట్రీలు మీరే స్వయంగా, మరెవ్వరి సాయం లేకుండా రాసినవి/వేసినవి అని తల్లిదండ్రులు ధ్రువపరుస్తూ సంతకం చేయాలి
- కవరు మీద: పిల్లల ప్రత్యేక సంచిక అనివార్యం.

ఎంట్రీలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: సెప్టెంబర్ 15, 2004



చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,

ఈక్కాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

CHANDAMAMA (TELUGU)
REGD NO. TN/PMG(CCR)-590/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO.
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO. FOREIGN NO. 374/03-05